జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 29 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 233 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:01 PM. దిన ఆనందాది యోగాము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**8వ వేతన సవరణ కమిషన్‌కు కేబినేట్ ఆమోదం**

న్యూఢిల్లీ,అక్టోబర్28(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. కోటీ పదిహేను లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, పింఛనుదారుల..

మిగతా1 2లో..

## ఏఐ టెక్నాలజీతో అప్రమత్తం

- డీప్‌ఫేక్ మోసాలతో జాగ్రత్త
- సేఫ్‌వర్డ్ టెక్నిక్ సూచించిన సీపీ సజ్జన్నార్

హైదరాబాద్,అక్టోబర్28(ప్రజాజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు మన జీవితంలో కీలకంగా మారింది. ఈ టెక్నాలజీ ఎంత శక్తివంతమైందో, అంతే ప్రమాదకరంగా

మిగతా 2లో..



# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

## టిక్కెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం



ధర్మ విజయ యాత్ర" లో భాగంగా హైదరాబాద్‌కు విచ్చేసిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామి వారిని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ .



### ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు

### ఆస్కార్ స్థాయికి సినీ పరిశ్రమను తీసుకెళ్లిన ఘనత మీదే

### సినీకార్మిక సంఘం సన్మాన సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్28(ప్రజాజ్యోతి): ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల మిగతా 2లో..

## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

- 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
- చేపట్టాల్సిన ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్,అక్టోబర్28(ప్రజాజ్యోతి): తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేందుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి మిగతా 2లో..

## కాకినాడ వద్ద తీరం దాటిన

# మొంథా తుఫాన్

## అర్ధరాత్రి వరకు తీవ్ర ప్రభావం

### గంటకు 9నుంచి 110 కిమీ వేగంతో గాలులు

- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- అమరావతి వాతావరణ శాఖ వెల్లడి
- తుఫాన్ ప్రభావంపై చంద్రబాబు సమీక్ష
- పునరావసం చర్యలకు ప్రత్యేక శ్రద్ధ
- ఆస్తి, ప్రాణనష్టం జరక్కుండా చర్యలు
- కొనసీమలో అప్రమత్తంగా ఎన్డీఆర్ఎఫ్ దళాలు
- అత్యవసర సేవలకు రంగంలోకి దిగేలా చర్యలు

అమరావతి,అక్టోబర్28(ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు సమీపంలో మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని అమరావతి ఐఎండీ ప్రకటించింది. పూర్తిగా తీరాన్ని దాటేందుకు మూడు నుంచి నాలుగు గంటలు సమయం పట్టే అవకాశం ఉందని పేర్కొంది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. కాకినాడ–మచిలీపట్నం మధ్య మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని విపత్తుల నిర్వహణ మిగతా 2లో..

## ఎరువుల కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ

- కంపెనీలకు రూ.37,952 కోట్ల చెల్లింపులు
- కేంద్ర కేబినేట్ నిర్ణయంపై కిషన్ రెడ్డి వివరణ



న్యూఢిల్లీ,అక్టోబర్28(ప్రజాజ్యోతి): ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గత 11 ఏళ్లుగా కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం మిగతా 12లో..

## హరీష్ రావుకు పితృవియోగం

- తండ్రి సత్యానారాయణ కన్నుమూత
- బావకు నివాళి అర్పించి..అక్కను ఓదార్చిన కెసిఆర్
- కేటీఆర్, బీఆర్ఎస్ నేతల నివాళి
- మంత్రులు పొన్నం తదితరుల నివాళి
- సంతాపం తెలిపిన సీఎం రేవంత్, వైఎస్ జగన్



హైదరాబాద్,అక్టోబర్28(ప్రజాజ్యోతి): సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్‌రావుకు పితృవియోగంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 12లో..

## బడులలోనే బ్రేక్ ఫాస్ట్..



- విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ
- గేమ్‌ఛేంజర్‌గా యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- వచ్చే ఏడునుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

ఖమ్మం,అక్టోబర్28(ప్రజాజ్యోతి): రాష్ట్ర విద్యా వ్యవస్థను గేమ్ చేంజర్‌గా మార్చే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మిగతా 12లో..

## బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

**అధికారంలోకి రాగానే అమలు**

**బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర విడుదల**

**మహాఘుట్‌బంధన్ మేనిఫెస్టో విడుదలలో తేజస్వి**

పాట్నా,అక్టోబర్28(ప్రజాజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ మంగళవారం నాడు విడుదల

మిగతా 12లో..

## శాతవాహనకు ఇక జనగామలో స్టాప్

హైదరాబాద్, అక్టోబర్28(ప్రజాజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ-సికింద్రాబాద్- విజయవాడ మధ్య రెగ్యులర్‌గా సర్వీసులందిస్తోన్న శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనపు స్టాపేజీ కల్పిస్తున్నట్లు

మిగతా 2లో..

### తెలంగాణ పత్తి రైతుల కష్టాలు

# తీర్చండి

- 8 ,12% తేమ శాతాన్ని పాటించడం సాధ్యంకాదు
- తేమ శాతాన్ని తక్షణమే 14% వరకు సడలించాలి
- సిసిఐ చైర్మన్ గా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోండి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వినతి
- సిసిఐ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాతో భేటి



నల్గొండ, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళ వారం ముంబైలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాను తో ప్రత్యేకంగా భేటి అయ్యారు. వారిద్దరి మధ్య సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మిగతా 2లో..

## మావోయిస్టులకు భారీ దెబ్బ

- పలువురు అగ్రనేతల లొంగుబాటు
- డీజీపీ శిశధర్ ఎదుట లొంగిపోయిన నేతలు
- పుల్లూరి ప్రసాద్ రావు, బండి ప్రకాశ్‌లో లొంగుబాటు
- లొంగిన వారిని ఆదుకుంటామన్న డీజీపీ శివధర్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్28(ప్రజాజ్యోతి): మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ మిగతా 12లో..



# కేసులు నిజమైతే హైదరాబాద్ వీడుతా

- లేదంటే కేటీఆర్, హరీష్ రావు వీడుతారా?
- జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ సవాల్
- జూబ్లీహిల్స్ ఎన్నికపై కాంగ్రెస్ వ్యూహం
- డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు

హైదరాబాద్,అక్టోబర్28(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై బీఆర్ఎస్ నేతలు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి ప్రతిగా నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులకి గట్టి సవాల్ విసిరారు. తన మీద పెట్టిన కేసులు నిజమైతే తాను రాజకీయాలని వదిలి.. హైదరాబాద్ మిగతా 2లో..



# సంపాదకీయం

## ఎల్ఐసి ఉనికికే ప్రమాదం !

ఆదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు. గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాలసీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘవులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్ళించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్సు అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్సు విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఆదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. డొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పుల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదిం చాలి. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరచాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి. నిజానిజాలను వెల్లడించేందుకు పోరాటం చేయాలి. ఓట్ చోరీ పక్కన పెట్టి ఎల్ఐసిని రక్షించే పోరాటానికి దిగాలి. అందుకు దేశంలోని ప్రజలు కూడా అడుగులు వేయాలి.

## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

మొదటిపేజీ తరువాయి..

శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు.

## తెలంగాణ పత్తి రైతుల కష్టాలు తీర్చండి

మొదటిపేజీ తరువాయి..

ఎంఎస్ పి సేకరణ, మరియు రైతులకు తక్షణ ఉపశమనం అందించాల్సిన అవసరాన్ని మంత్రి సీసీఐ చైర్మన్ కు వివరించారు. తెలంగాణతో సహా దక్షిణ భారత రాష్ట్రాలలో అధిక తేమ స్థాయిలు ఉన్న కారణంగా, ప్రస్తుత నిబంధనల ప్రకారం నిర్దేశించిన 8 ,12% తేమ శాతాన్ని పాటించడం అసాధ్యమని మంత్రి స్పష్టం చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, తుఫాను వల్ల పంటలు దెబ్బతిన్నాయి. అందుకే, రైతులకు నష్టం జరగకుండా ఉండేందుకు తేమ శాతాన్ని తక్షణమే 14% వరకు సడలించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న సాగు ఖర్చులకు అనుగుణంగా పత్తికి కనీస మద్దతు ధర (ఎమ్ ఎస్ పి)ని సవరించాలని, అలాగే



అన్ని పత్తి పండించే జిల్లాల్లో సి సి ఐ కొనుగోలు కేంద్రాలను విస్తరించి, ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ నుండి రైతులను కాపాడాలని కోరారు. తెగులు వల్ల నష్టం మరియు అకాల వర్షాలతో నష్టపో యిన రైతులకు ప్రత్యేక ఉపశమన ప్యాకేజీ అందించాలన్నారు. గత సీజన్లలో సేకరించిన పత్తికి సంబంధించి రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చే యాలని, మార్కెట్ యార్డ్ స్థాయి లో ఆధునిక తేమ పరీక్షా కేంద్రాల ను ఏర్పాటు చేయాలి. తెలంగాణ రైతులకు న్యాయంజరిగి, వస్త్రసర ఫరాగొలుసు బలోపేతం అయ్యేలా సి సి ఐ చైర్మన్ వ్యక్తిగత శ్రద్ధ వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభ్యర్థించారు. మంత్రి తన విజ్ఞప్తి లో పేర్కొన్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం తో చర్చించి, సానుకూలం గా పరిష్కరిస్తామని సి సి ఐ చైర్మన్ లలిత్ కుమార్ గుప్తా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి హామీ ఇచ్చారు.మంత్రి వెంట జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కేసులు నిజమైతే హైదరాబాద్ వీడుతా

మొదటిపేజీ తరువాయి..

విడిచి వెళ్లిపోతానని ఛాలెంజ్ చేశారు. కానీ ఆ కేసులు ఫాల్స్ అని తేలితే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వం తనపై, తన కుటుంబ సభ్యులపై, అనుచరులపై ఒకే సంవత్సరంలో 20 నుంచి 30 తప్పుడు కేసులు పెట్టిందని ధ్వజమెత్తారు. తన మీద రౌడీ అని ప్రచారం చేయడంపై బీఆర్ఎస్ నేతల కుట్ర ఉందని విమర్శించారు నవీన్ యాదవ్. తనకు న్యాయవ్యవస్థ నమ్మకం కలిగించిందని.. తనను కాపాడిందని ఉద్ఘాటించారు. అలాగే, కాంగ్రెస్ ప్రచార రథాన్ని తగులబెట్టే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై కూడా కేసు నమోదైందని తెలిపారు. పోలీసులు ఈ విషయంపై చర్య తీసుకుంటారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పైన విశ్వాసం ఉంచారని నవీన్ యాదవ్ నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుందని నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ప్రతి డివిజన్ వారీగా మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉప ఎన్నికలో ప్రతి ఓటు కీలకమని భావించిన సీఎం, బలమైన మంత్రులను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో రహమత్‌నగర్ డివిజన్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను నియమించారు. బోరబండ డివిజన్ బాధ్యతలు సీతక్క, మల్లు రవికి అప్పగించారు. వెంగళ్ రావునగర్ డివిజన్‌లో తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సమన్వయం చేస్తారు. సోమాజిగూడ డివిజన్ పర్యవేక్షణ బాధ్యతలు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ వహించనున్నారు. షేక్‌పేట డివిజన్ బాధ్యతలు కొండా సురేఖ, వివేక్ తీసుకుంటారు. ఎర్రగడ్డ డివిజన్‌ను దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు చూసుకుంటారు. అలాగే యూసుఫ్‌గూడ డివిజన్ పర్యవేక్షణ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నంలకు అప్పగించారు. ఉప ఎన్నికలో సమన్వయం, ప్రచార వ్యూహం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రతి మంత్రి స్థాయిలో పర్యవేక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## సినీ కార్మికులకు ప్రభుత్వం అండ




మొదటిపేజీ తరువాయి..

నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లూ మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ వద్ద తీరం దాటిన మొంథా తుఫాన్



మొదటిపేజీ తరువాయి..

సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో తుపాన్ కదిలిందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి మచిలీపట్నానికి 120 కిమీ, కాకినాడకి 110 కిమీ, విశాఖపట్నానికి 220 కిమీ దూరంలో కేంద్రీకృతమైందని తెలిపారు. పూర్తిగా తీరం దాటడానికి 3-4 గంటల సమయం పడుతోందన్నారు. దీని ప్రభావంతో కోస్తా వెంబడి గంటకు 90-100 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వివరించారు. ప్రజలు సురక్షితంగా ఇంట్లోనే ఉండాలన్నారు. కృష్ణా జిల్లాలోని గుడివాడలో తుఫాను ప్రభావంతో భారీ గాలులతో పలుచోట్ల ప్రధాన రహదారుల్లో చెట్లు నేలకూలాయి. ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, గుడివాడ ముదినేపల్లి ప్రధాన రహదారిలో వృక్షాలు నేల కూలాయి. గుడివాడ - విజయవాడ ప్రధాన రహదారిలో వృక్షాలు నేలకొరిగాయి. దీంతో రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. హుటాహుటిన విపత్తు స్పందన / అగ్నిమాపక శాఖ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. చిమ్మ చీకటిలో ఆధునిక యంత్ర సామాగ్రితో రోడ్లపై కూలిన చెట్లను బృందాలు తొలగిస్తున్నాయి. ముదినేపల్లి ప్రధాన రహదారిలో కూలిన వృక్షాలను గుడివాడ రూరల్ పోలీసులు తొలగించారు. ప్రకాశం జిల్లాలో తుపాను ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడుతున్నాయి. ఈదురు గాలులతో ఒంగోలుతో పాటు తీర ప్రాంత గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నాగులుప్పలపాడు మండలం చదలవాడ వద్ద రామన్న చెరువుకి గండి పడింది. ఒంగోలు - చీరాల రహదారిపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు క్లియర్ చేస్తున్నారు. వర్షాల ధాటికి సంతనూతలపాడు చెరువు నిండి అలుగు పారుతుంది. ఒంగోలు - చీమకుర్తి రహదారిపై వరద నీరు భారీగా ప్రవహిస్తోంది. ముందస్తు చర్యల్లో భాగంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చెట్లు పడి, విద్యుత్ తీగలు తెగి, స్తంభాలు కూలిన ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పరిస్థితిని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. నిపిపివేసిన ప్రాంతాల్లో త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరించేలా మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సమస్య తలెత్తిన ప్రాంతాల్లో సిబ్బంది వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. విశాఖపట్నంలో మొంథా తుఫాన్ బీభత్సం సృష్టించింది. బలమైన ఈదురుగాలుల కారణంగా భారీ చెట్లు, స్తంభాలు విరిగిపడ్డాయి. కుండపోత వర్షం కురవడంతో వైజాగ్ లోని సింధియా రోడ్డు నీట మునిగింది. కొన్ని చోట్ల రోడ్డుకి అడ్డంగా పడిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఒక ప్రాంతంలో కారుపై భారీ వృక్షం పడటంతో వాహనం ధ్వంసమైంది. కొన్ని ప్రదేశాల్లో భారీ ట్రాఫిక్ జామ్ అయింది. అధికారులు చెట్లను తొలగిన్నారు. భారీ వర్షాల కారణంగా విజయవాడ దుర్గగుడ ఘాట్ రోడ్డుని అధికారులు మూసివేశారు. కనకదుర్గ నగర్, లిఫ్ట్ మార్గం ద్వారా అమ్మవారిని దర్శించుకోవాలంటూ భక్తులకు అధికారులు సూచించారు. మొంథా తుపాను ప్రభావంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో మంగళవారం మంత్రులు, పలు శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, అనిత, నారాయణ హాజరయ్యారు. తుపాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తినష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. సహాయక చర్యలు, పునరావాసం, నష్టం అంచనా అంశాలపై దృష్టిపెట్టాలని ఆదేశించారు సీఎం చంద్రబాబు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

## ఏఐ టెక్నాలజీతో అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

కూడా మారుతోంది. ముఖ్యంగా డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా మన ముఖం, మన గొంతును కూడా కచ్చితంగా నకిలీగా సృష్టించడం సాధ్యమైంది. ఇప్పుడు ఎవరికైనా మీ వీడియో లేదా వాయిస్‌ను వాడి, మీరు మాట్లాడుతున్నట్టుగా నకిలీ సందేశాలు పంపడం, వీడియోలు తయారు చేయడం లేదా కాల్స్ చేయడం సాధ్యమవుతోంది. దీంతో వ్యక్తిగత, ఆర్థిక మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. తాజాగా పలు దేశాల్లోనే కాకుండా మన దేశంలో కూడా డీప్‌ఫేక్ ఆధారంగా మోసాలు జరుగుతున్నాయి. కొంతమంది మోసగాళ్లు మీ స్నేహితులు, బంధువులు, సహచరులు లేదా అధికారులుగా నటిస్తూ డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి మోసాలను గుర్తించడం చాలా కష్టంగా మారింది, ఎందుకంటే అవి నిజంగా ఉన్నట్లే కనిపిస్తాయి. ఇలాంటి మోసాల నుంచి రక్షణ పొందేందుకు ఒక సులభమైన కానీ అత్యంత ప్రభావవంతమైన పద్ధతి 'సేఫ్ వర్డ్'. అది మీరు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సహచరులతో మాత్రమే పంచుకునే ఒక ప్రత్యేక పదం లేదా సంకేతం. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వస్తే, ఆ వ్యక్తి నిజమా కాదా తెలుసుకోవడానికి ఆ 'సేఫ్ వర్డ్' అడగాల్సి ఉంటుంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ ఈ విషయంలో ప్రజలకు హెచ్చరిక చేశారు. ఇలాంటి విషయాల్లో జాగ్రత్త అవసరమని అన్నారు. సేఫ్ వర్డ్ ఎలా ఉపయోగించాలంటే.. మీకు అత్యంత నమ్మకమైన వారితో ఒక ప్రత్యేక సేఫ్ వర్డ్ నిర్ణయించుకోండి. అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు ఆ వర్డ్ అడిగి ధృవీకరించండి. ఆ సేఫ్ వర్డ్‌ను బయట ఎవరితోనూ పంచుకోకండి. బ్యాంక్ వివరాలు, క్లిఖలు లేదా వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకండి. ఏఐ మన జీవితాన్ని సులభతరం చేస్తుంది, కానీ అదే మన భద్రతకు ప్రమాదం కావచ్చు. టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండటం, కొత్త మోసాలపై అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. 'సేఫ్ వర్డ్' వంటి చిన్న జాగ్రత్త ? పెద్ద ప్రమాదాల నుంచి మిమ్మల్ని కాపాడగలదన్నారు. ఇలాంటి మోసాలపై అవగాహన పెంచే ప్రయత్నంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఎక్స్ లో ఒక హెచ్చరిక పోస్టు చేశారు. ఏఐ టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో, అంతే జాగ్రత్త అవసరం అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ భద్రత కోసం 'సేఫ్ వర్డ్' విధానం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఒక చిన్న జాగ్రత్త ? పెద్ద మోసాల నుండి కాపాడుతుంది అంటూ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

జీతాలు, పింఛన్లు పెంచేందుకు వీలుగా 8వ వేతన కమిషన్‌కు కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రంజన దేశాయ్ ఈ పే కమిషన్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. ప్రస్తుత 7వ వేతన సవరణ సంఘం కాలపరిమితి 2026తో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ తర్వాత కొత్త వేతన సవరణ అమలు చేయడానికి వీలుగా 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై పలువురు కేంద్ర మంత్రులు, మంత్రిత్వ విభాగాల సిబ్బందితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపింది. అనంతరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌లో ఛైర్‌పర్సన్, ఇద్దరు సభ్యులు ఉండనున్నారు. ఈ సంఘం 18 నెలల్లో సిఫార్సులు ఇవ్వనుందని కేంద్రం ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశంలో సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మంది పింఛనుదారుల వేతనాలు, భత్యాలు ఎంత ఉండాలో నిర్ణయించడంలో వేతన సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతమున్న జీతాలు, పింఛన్లను ఎంత మేర పెంచాలో ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేపడుతుంది.


## శాతవాహనకు ఇక జనగామలో స్టాప్

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించింది. అక్టోబర్ 30 నుంచి ప్రయోగాత్మకంగా ఈ రైలు జనగామ రైల్వే స్టేషన్‌లో ఆగుతుందని తెలిపింది. విజయవాడ-సికింద్రాబాద్ (12713) శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఉదయం క నిమిషం పాటు; సికింద్రాబాద్-విజయవాడ రైలు (12714) సాయంత్రం 5.19/5.20 గంటల మధ్య జనగామ రైల్వే స్టేషన్‌లో ఒక నిమిషం పాటు ఆగుతుందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ.శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఏజెన్సీ సర్టిఫికెట్ల మాఫియా బహిర్గతం....

**ఫేక్ ఏజెన్సీ సర్టిఫికెట్ తో ప్రభుత్వ ఉద్యోగాలు కొల్లగొట్టిన లంబాడి తెగ వ్యక్తిపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్...**








**చింతలమానేపల్లి :అక్టోబర్: 28 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ రిజర్వేషన్ హక్కులపై కత్తి లాంటి దెబ్బగా మారిన "ఫేక్ ఏజెన్సీ సర్టిఫికెట్ల మాఫియా" పై ఆగ్రహ జ్వాలలు చెలరేగాయి. ఉట్నూర్‌లో ఆదివాసి విద్యార్థి సంఘాల నాయకులు బహిరంగ ప్రెస్‌మీట్ నిర్వహించి, "తప్పుడు తెగ గుర్తింపులతో ప్రభుత్వ ఉద్యోగాలు కొల్లగొట్టిన నకిలీ అభ్యర్థులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి" అని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.

**జాదవ్ నికేష్ కేసు కేంద్ర బిందువు....** ఈ వివాదానికి కేంద్రబిందువుగా నిలుస్తున్నది ఉట్నూర్ మండలానికి చెందిన జాదవ్ నికేష్ కేసు. తాను ఏజెన్సీ ప్రాంత గిరిజనుడినని చూపిస్తూ, ఉట్నూర్ తహసీల్దార్ కార్యాలయం ద్వారా జారీ చేయించుకున్న షెడ్యూల్డ్ ట్రైబ్ సర్టిఫికెట్ (%ఖ%/601/2019, తేదీ: 01.11.2019) ఆధారంగా ప్రభుత్వం టీచర్ ఉద్యోగం సంపాదించాడు.

హాల్ టికెట్ నెంబర్ :1753120266, %ఖఆఆఐ%. (ఉమ్రి) (నార్నూర్ )ఎస్ జిటి తెలుగు మీడియం,

అయితే, జిల్లా కలెక్టర్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్క్రూటినీ కమిటీ విచారణలో ఈ సర్టిఫికెట్ ఫేక్ అని తేలింది. కలెక్టర్ ప్రొసీడింగ్స్ నంబర్ %ఖ%3/2596/2019-12, తేదీ 31.01.2020 ప్రకారం, జాదవ్ నికేష్ సమర్పించిన పత్రాలు పరస్పర విరుద్ధమని, కుటుంబ వృక్షాలు అసత్యమని, 1950 సంవత్సరం నుండి ఏజెన్సీ పరిధిలో నివాసం ఉన్న ఆధారాలు లేవని పేర్కొంది. దీంతో ఆ సర్టిఫికెట్ రద్దు చేయబడింది.

రెండు కుటుంబ వృక్షాలతో దరఖాస్తు ః అసత్య సమాచారం

జిల్లా కలెక్టర్ ఎస్.ఎమ్.టి. డి. దివ్య (%।జుఐ%) గారు జారీ చేసిన ప్రొసీడింగ్స్ నంబర్ %ఖ%3/2596/2019-12, తేదీ 31.01.2020 ప్రకారం, జాదవ్ నికేష్ (తండ్రి) గోవింద్, గ్రామము ఎక్స్ రోడ్, నాగపూర్ (వీ), ఉట్నూర్ మండలం ః తన ఏజెన్సీ స్థానిక షెడ్యూల్డ్ తెగ గుర్తింపును నిరూపించేందుకు రెండు వేర్వేరు గ్రామాల ః

సకేరా మరియు నాగపూర్ ః కుటుంబ వృక్షాలను సమర్పించినట్లు విచారణ కమిటీ గుర్తించింది.

ఒక కుటుంబ వృక్షం ఉట్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించగా,

మరొకటి ఐటిడిఏ ఉట్నూర్ కార్యాలయంలో సమర్పించారు.

ఈ రెండు వృక్షాల్లో పూర్వీకుల పేర్లు, తాతలు, ముత్తాతలు పరస్పరం భిన్నంగా ఉండటంతో,

దరఖాస్తుదారుడు అసత్య సమాచారం సమర్పించి అధికారులను తప్పుదోవ పట్టించినట్లు

స్క్రూటినీ కమిటీ స్పష్టం చేసింది.

సాక్ష్యాలు విఫలమయ్యాయి ః ఫేక్ ఏజెన్సీ గుర్తింపు

కమిటీ సమీక్షలో నికేష్ 1950 సంవత్సరం నుండి తన పూర్వీకులు ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతంలో నివసించినట్లు నిరూపించడంలో పూర్తిగా విఫలమయ్యాడు. 1955-56, 1960-61, 1972-73, 1994-95 పహాణీలు, ఓటరు జాబితాలు, భూమి పత్రాలు పరిశీలించినా ఏజెన్సీ వాస్తవ నివాసం నిర్ధారించే ఆధారాలు లభించలేదు. దీని ఆధారంగా స్క్రూటినీ కమిటీ మరియు జిల్లా కలెక్టర్ నిర్ణయించారు. జాదవ్ నికేష్ సమర్పించిన 01.11.2019 నాటి సర్టిఫికెట్ నంబర్ %ఖ%/601/2019 ఫేక్ అని తేలింది. అతను స్థానిక షెడ్యూల్డ్ తెగకు చెందినవాడు కాదని ప్రకటిస్తూ, ఆ సర్టిఫికెట్ రద్దు చేయబడుతోంది." అయితే, ఆ ఉత్తర్వుల తర్వాత కూడా అతను ఇప్పటికీ ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతున్నాడు. ఈ పరిస్థితిని "న్యాయ పరమైన అవమానం"గా పరిగణిస్తూ ఆదివాసి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

**ఫేక్ సర్టిఫికెట్లు, నిజమైన గిరిజనులకు అన్యాయం :** ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిడాం జంగుదేవ్ పటేల్ మాట్లాడుతూట,"నిజమైన గిరిజన విద్యార్థులు మెరిట్ లిస్టులో ఉన్నా ఉద్యోగం పొందలేకపోతున్నారు. ఫేక్ ఏజెన్సీ సర్టిఫికెట్లతో ఉన్న కొంతమంది ఉద్యోగాలు పొందారు. ప్రభుత్వమే ఈ వ్యవస్థను పర్యవేక్షించడంలో విఫలమైంది. ఫేక్ సర్టిఫికెట్లతో ఇప్పటి వరకు ఉద్యోగాలు చేసిన వారందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారు తీసుకున్న సాలరీ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు రికవరీ చేయాలి," అన్నారు. ఆయన ఇంకా అన్నారు ఇకనైనా ప్రభుత్వం మేల్కొని, ఐటీడీఏ పరిధిలోని అన్ని విభాగాల్లో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి సర్టిఫికెట్‌ను డిజిటల్ వెరిఫికేషన్ ద్వారా పరిశీలించాలి. ఫేక్ సర్టిఫికెట్లతో వచ్చిన ఉద్యోగులను ఒక్కొక్కరిని బయటకు లాగి చట్టపరంగా శిక్షించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా మా ఉద్యమం కొనసాగుతుంది," అని హెచ్చరించారు.

ఇది రిజర్వేషన్ వ్యవస్థపై దాడి' ః ఆత్రం ఉపేందర్,

ఆదివాసి విద్యార్థి సంఘం ( ఏ ఎస్ యు )జిల్లా ప్రధాన కార్యదర్శి పెందుర్ తుకారాం మాట్లాడుతూఇది కేవలం ఒక ఫేక్ సర్టిఫికెట్ విషయం కాదు, ఇది ఆదివాసి రిజర్వేషన్లపై ప్రత్యక్ష దాడి. ప్రభుత్వమే సర్టిఫికెట్ ధృవీకరణలో నిర్లక్ష్యం చూపడం వల్లే ఈ స్థితి వచ్చింది. ఉద్యోగాలు నిజమైన అర్హులకు అందే వరకు, ఫేక్ ఏజెన్సీలను బహిర్గతం చేసే వరకు మా పోరాటం ఆగదు," అన్నారు. ఆదివాసి ఏ ఎస్ యు ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి సిడాం శంభు మాట్లాడుతూ జాదవ్ నికేష్ లాంటి వారు కేవలం ప్రభుత్వాన్ని కాదు, పేద గిరిజన విద్యార్థుల ఆశలను మోసం చేశారు. ఫేక్ ఏజెన్సీ సర్టిఫికెట్లు సృష్టించిన అధికారులు, మధ్యవర్తులపై కూడా విచారణ జరిపి, వారిని సస్పెండ్ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము." అని అన్నారు. నిజమైన గిరిజనులకు న్యాయం ః మెరిట్ పునరుద్ధరణ అవసరం ఆదివాసి విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగం దీపక్ మాట్లాడుతూ ఫేక్ సర్టిఫికెట్లు రద్దు చేసిన తర్వాత, ఆ ఉద్యోగాలను వెంటనే మెరిట్ లిస్టులో ఉన్న నిజమైన అభ్యర్థులకు ఇవ్వాలి. అంతే కాదు, ఫేక్ వ్యక్తులు తీసుకున్న సాలరీ మొత్తం ఆ అరులకు పరిహారంగా ఇవ్వాలి," అని పేర్కొన్నారు.

**ప్రత్యేక నిఘా కమిటీ ఏర్పాటే పరిష్కారం :** ఉట్నూర్ మండల అధ్యక్షుడు పెందుర్ జంగు అన్నార,ట "ఫేక్ ఏజెన్సీ సర్టిఫికెట్లను అడ్డుకునే శాశ్వత పరిష్కారం డిజిటల్ ధృవీకరణ వ్యవస్థతో పాటు, ప్రత్యేక నిఘా కమిటీ ఏర్పాటు చేయడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ప్రతి ఉద్యోగి సర్టిఫికెట్ ను ఐ టి డి ఏ కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల ద్వారా పూర్తిగా డిజిటలైజ్ చేసి, ప్రతి పౌరుడికి అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి," అన్నారు.

**'ఫేక్ ఏజెన్సీలకు శిక్ష, నిజమైన వారికి హక్కులు' :** సంఘ నాయకులు మరోసారి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ః "ప్రస్తుతం ఫేక్ సర్టిఫికెట్లప్రభుత్వ జీతాలు తీసుకుంటూ గిరిజన రిజర్వేషన్లపై దొంగలుగా జీవిస్తున్న వారిని వెంటనే గుర్తించి, కేసులు నమోదు చేయాలి. వాళ్లు తీసుకున్న ప్రతి రూపాయి ప్రభుత్వానికి తిరిగి చెల్లించే వరకు, మేము మౌనం ఉండము, అన్నారు.

**ఆదివాసి సమాజం నష్టపోయిన దశ,..:** ఫేక్ ఏజెన్సీ సర్టిఫికెట్ల దందా వల్ల ప్రతి ఏజెన్సీ గ్రామంలో గిరిజన కుటుంబాలు నష్టపోయాయి. తమ పిల్లలు చదివి ఉద్యోగం పొందాలన్న కల ఈ ఫేక్ వ్యవస్థల వల్ల ధూళి బారింది.

సామాజిక స్థాయిలో గిరిజనులపై మరింత వెనుకబడిన భావం పెరిగింది. ఈ అన్యాయాన్ని తొలగించకపోతే రిజర్వేషన్ వ్యవస్థనే ప్రజలు నమ్మే పరిస్థితి ఉండదు, అని సంఘాలు స్పష్టంగా హెచ్చరించాయి.

**సమాఖ్యల తీర్మానం...**

**ప్రెస్‌మీట్‌లో ఆదివాసి సంఘాలు కలసి తీర్మానించాయి :**

1.జాదవ్ నికేష్ యొక్క ఉద్యోగం తక్షణం రద్దు చేయాలి2.ఇప్పటివరకు తీసుకున్న సాలరీ మొత్తాన్ని రికవరీ చేయాలి.

3.ఫేక్ సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి.4.మెరిట్ లిస్టులో ఉన్న నిజమైన అభ్యర్థులను వెంటనే నియమించాలి.

5.రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఐటిడి ఏ పరిధి ఉద్యోగులను డిజిటల్ వెరిఫికేషన్ ద్వారా పరిశీలించాలి.6. ఫేక్ సర్టిఫికెట్ మాఫియా వెనక ఉన్న బ్రోకర్లు, ఏజెంట్లు, రాజకీయ సహకారులను బయటపెట్టాలి.జ

**విద్యార్థి సంఘాలు డిమాండ్ :** జాదవ్ నికేష్ ఫేక్ ఏజెన్సీ కోసం తప్పుడు వ్యక్తికి వరి పత్రాలపై సాక్షి సంతకాలు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి!

**విద్యార్థి సంఘాలు వెల్లడిస్తున్నాయి** ః ఫేక్ ఏజెన్సీ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసినవారికి విట్‌నెస్‌గా సంతకం చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవు.

జాదవ్ నికేష్ వంటి తప్పుడు వ్యక్తికి సాక్షిగా సంతకాలు పెట్టినవారిపై కఠిన చర్యలుజ తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

**భారతీయ న్యాయ వ్యవస్థ ప్రకారం :**

%ఔశ్రీఐ% సెక్షన్ 336, 340, 342, 344

%।ఖ్రు 191, 193, 465, 471 % ఇలాంటి తప్పుడు సాక్ష్యం ఇవ్వడం లేదా తప్పుడు పత్రాలకు సంతకం చేయడం 3%--%7 సంవత్సరాల జైలు శిక్ష మరియు భారీ జరిమానాకి కారణం అవుతుంది. వీటన్నీ "రాక్షస సంతకాల్లు"్మ భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి తప్పుడు పత్రాలకు సాక్షిగా నిలబడకూడదు. చట్టం ఎవరినీ క్షమించదు ః నిజమైన పత్రాలకు మాత్రమే సాక్ష్యం ఇవ్వాలని విద్యార్థి సంఘాలు స్పష్టం చేస్తున్నారు.

**ప్రెస్ క్లబ్ లో ముగింపు సందర్భం గా నినాదాలు మార్మోగాయి ః**

"ఫేక్ సర్టిఫికెట్లు రద్దు చేయాలి!",నిజమైన గిరిజనులకు న్యాయం చేయాలి!",

మా హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది!".ఈ ఘటన ఒక వ్యక్తి కేసుగా కనిపించినా, ఇది గిరిజన సమాజ ఆత్మగౌరవాన్ని తాకిన పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే, ఈ పోరాటం రాష్ట్రవ్యాప్తంగా ఉధృతమవుతుందని, అదేవిదంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నకిలీ సర్టిఫికెట్ లతోఉద్యోగాలు చెస్తున్నందునఅన్ని మండలాలలో క్షేత్ర స్థాయిలోవిచారణ జరిపి చర్యలు చేపట్టాలని బెజ్జుర్ మండలం నుండి మర్తిడి నివాసి సపవట్ జిత్తునాయక్ ఉట్స్ సారంగపల్లి ఏజెన్సీ ఏరియాలో ఉన్నట్లు సర్టిఫికెట్ పొంది ఉపాధ్యా ఉద్యోగం చేస్తున్నారని విరిపై అధికారులకు పిర్యాదు చేసిన డి టి రమాదేవి, పి ఓ చర్యలు చేపట్టలేదని, సంఘ నాయకులు ప్రకటిస్తు ఒక ప్రకటనలో తెలిపారు.

# పత్తి పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభం

**- కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో పత్తి పంట కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖాధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిసిఐ ( సిసీఐ ) సంస్థ సమయానికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి పత్తి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ సౌకర్యం కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు పత్తి అమ్మకానికి సంబంధించిన స్లాట్‌లను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ఏవోలు, ఏఈవోలు రైతులకు కపాస్ కిసాన్ యాప్ వినియోగం గురించి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు తేమ శాతం కారణంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వారి పంటకు ఖచ్చితంగా మద్దతు ధర అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, కాటన్ పర్చేసింగ్ ఆఫీసర్స్ ఓం బూట్లే, ఈరన్నతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న సింధు యక్షగానం కళకు కాపాడాలి - కౌట్ల గ్రామస్తులు



**సారంగాపూర్ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో జానపద కళలలో ఒకటైన సింధుయాక్షగానం. మండలంలోని కౌట్ల(బి )గ్రామంలో సింధు యాక్షగానకళాకారులు. ఆట ఆడుతామని గ్రామస్తులను అడగగా గ్రామ పెద్దలు అనుమతినిచ్చి కళాకారులకు ప్రోత్సాహకంగా కొంత విరాళం ఇచ్చారు.కళకు గతంలో ఎంతో ఆధారఉండేదని నేడు అంతరించి పోతున్నాయని కొద్ది మంది కళాకారులు తమ వృత్తి గా భావించి ఈ కళను కాపాడు తున్నారు.నేడు ఆధునిక విద్యా విధానంతో వెళ్తున్న యువత కు గతంలో గ్రామీణ జీవన విధానంలో నాటకాల ద్వారా ప్రజలందరూ ఒక దగ్గరకు చేరి నాటకాన్ని వీక్షించేవారు.దీని ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందేవారు.ప్రస్తుతం టీవీ, కంప్యూటర్,చరవాణి రంగం లో యువత బిజీ జీవితాన్ని గడుపుతున్నారు. గ్రామలలో పూర్వం కళలను ఏవిధంగా అందరించేవారు. నేటి యువత తెలుసు కోవాలి అని ప్రతి కళకారున్ని ప్రోత్సాహించాలి. నాటి ప్రజలు మానసిక ఉల్లాసం ఏ విధంగా పొందేవారు.నేటి యువత గ్రహించాలని కలసి, మెలసి ఉండే ఏంత ఆనందమో తెలుసుకోవాలిని గ్రామ పెద్దలు, వృద్ధులు అన్నారు.

# కంపెనీ పేరా 18లక్షల డబ్బులు మోసం

**- ఇప్పించాలంటూ ఎస్పీ డాక్టర్ - జి జానకి షర్మిలకు ఫిర్యాదు**



**ఖానాపూర్ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలం తర్లపాడు కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధి ఏనుగు సురేష్ రెడ్డి (సుర వీరారెడ్డి) శ్రీ లక్ష్మీ చంద్రమ్మ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ పేరా ఒక్కొక్కరి దగ్గర 1లక్ష 50వేలు చొప్పున 5 సంవత్సరాల క్రితం12చే పెట్టుబడి 18లక్షలు పెట్టించి నేటికీ ఉసేత్తకపోవడంతో నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిలను కలిసి సోమవారం ఫిర్యాదు చేశారు 12 మంది ఖానాపూర్,కడెం, పెంబి, దస్తురాబాద్,మండలాలకు చెందిన దోనికని బీమయ్య (చిన్నయ్య )పురపాటి రాజేశ్వర్ రెడ్డి రాజమౌళి,ఎం డి కాజా గుడిసె నరసయ్య నరసింహారెడ్డి రాజారెడ్డి రాజేశ్వర్ రెడ్డి చంద్రభూషణ్ రెడ్డి బండారు రవి లింగన్న పుప్పల రవి తదితరులు ఎస్పీకి కలిసి ఆ కంపెనీ పేర వసూలు చేసిన వ్యక్తి ద్వారా డబ్బులు ఇప్పించాలని కోరారు మండలాల్లో బయో ఇంధనం సేంద్రియ వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధికి ఎంసీఏ ఎంపీ ఓలు ముఖ్యపాత్ర పోషిస్తాయని ఆశ చూపి సంవత్సరాలు గడిచిన పట్టించుకోకపోవడంతో ఇటీవల కలిసి అడిగితే కంపెనీది లేదు ఏం లేదు నాకు సంబంధం లేదు అంటూ దాటవేశారని ఆరోపించారు పెట్టుబడుల పేరు వసూలు చేసి ఈ ప్రాజెక్టును ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి గ్రామంలో ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు ప్రాజెక్టుకు కావలసిన రా మెటీరియల్ సూపర్ సేఫియర్ గడ్డి దీన్ని రైతుల ద్వారా పండించ దానికి పెట్టుబడులు తీసుకుంటున్నామని అన్నారని ఎస్పీకి ఫిర్యాదు చేసిన పత్రంలో పేర్కొన్నారు ఐదు సంవత్సరాల క్రితం మూడు శాతం వడ్డీతో డబ్బులు తెచ్చి ఇచ్చామని మోసం చేసిన సుర వీర రెడ్డి సదరు వ్యక్తిపై చట్టరీత చర్యలు తీసుకొని డబ్బులు వాపస్ ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు.

# వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులు వేగవంతం

**- కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి) :** జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో, ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో జరుగుతున్న ఈ పనులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల భవనాలు, రహదారులు, ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. కళాశాల ప్రధాన భవనం, రోడ్డు నిర్మాణం, బాలక, బాలికల వసతి గృహాలు, ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ వసతి గృహాలు, అతిథి గృహం, ఇతర విభాగాల పనులు ప్రస్తుతం ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి, అన్ని సదుపాయాలతో కూడిన ఆధునిక కళాశాలను రూపుదిద్దుతున్నామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# ఉద్యోగం అనేది ప్రతీ నిరుద్యోగి స్వప్నం

**- సింగరేణి జాబ్ మేళాలతో 23,650 మందికి ఉద్యోగాలు - సిఎరి ఎన్ బలరాం**



**మంచిర్యాల, 28, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** ఉద్యోగం అనేది ప్రతీ నిరుద్యోగి స్వప్నం అని, సింగరేణి సహకారం తో మెగా జాబ్ మేళా కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని ,ప్రభుత్వ చొరవకు యువత తరపున హర్షం వ్యక్తం అవుతోందని సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరాం అన్నారు .మంగళవారం ఒక ప్రకటనలో పలు విషయాలు వెల్లడించారు. ప్రభుత్వ సంకల్పం - సింగరేణి సౌజన్యంతో ఘనంగా ఏర్పాట్లు చేశామని ,ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 7 పట్టణాల్లో భారీ జాబ్ మేళా కార్యక్రమాలు, పాల్గొన్న 66 వేల 965 మంది నిరుద్యోగ యువత పల్గోన్నట్లు తెలిపారు. ఒక ఉత్సవంగా, ఉత్సాహంగా జాబ్ మేళాలు కొనసాగుతున్నాయని అన్నారు .ఉద్యోగం అనేది ప్రతీ నిరుద్యోగి స్వప్నం తగిన విద్యార్హతలు ఉన్నా, హైదరాబాద్ నగరంలో కంపెనీల చుట్టూ తిరిగినా ఉద్యోగం లభిస్తుందన్న హామీ ఉండదన్నారు. అలాంటి పరిస్థితుల్లో, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల యువత ముంగిటకే హైదరాబాద్లోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి, వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కల్పిస్తోందని అన్నారు .నిరుద్యోగుల ముఖాలపై వెలుగులు నింపుతూ, సింగరేణి గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగ మేళాల రూపంలో ఒక బృహత్తర యజ్ఞాన్ని నిర్విరామంగా కొనసాగిస్తోందని, దాదాపు 24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపిందన్నారు .

# కొండగట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిఆర్పి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ



**మంచిర్యాల, 28, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా మహేష్ వర్మ కొండగట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న కు , రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా, నిబద్ధతతో నిర్వర్తించి, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి, రానున్న రోజుల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీని మంచిర్యాల జిల్లాలోని 3 నియోజకవర్గాల్లో అధికారంలోకి తీసుకువస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సంహరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొండగట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నాయకులు పాకాల దినకర్, దాస్యపు దీపక్, సీపతి సాయి కుమార్, బండారి చిరంజీవి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ ప్రతినిధి మోటపలుకుల వెంకట్ లు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి) :** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం నిర్మల్ గ్రామీణ మండలం అనంతపేట్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన టెంట్, తదితర సౌకర్యాలను పరిశీలించారు. తప్పనిసరిగా సరిపడినన్ని గన్ని సంచులు, టార్పాలిన్లు, తేమ యంత్రాలు, తూకపు యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు రైతులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. సరిపడినంత మంది సిబ్బంది ప్రతిరోజూ కొనుగోలు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వివరాలు, మద్దతు ధర, టోల్ ఫ్రీ నంబర్, తదితర వివరాలు రైతులకు తెలిసేలా బ్యానర్లను ప్రదర్శించాలని చెప్పారు. రైతులతో ప్రతి రైతు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి మాత్రమే అమ్మాలని సూచించారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని చెప్పారు. ప్రైవేటు వ్యక్తులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. తప్పనిసరిగా తమ ధాన్యాన్ని శుభ్రపరచిన తర్వాతనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. దీని ద్వారా రైతులకు అధిక ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అవగాహన వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలకు సంబంధించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27 వ తేదీ నుంచి, నవంబర్ రెండవ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విజిలెన్స్ ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో విజిలెన్స్ ఇన్స్ పెక్టర్ రవీందర్ సంతోషం, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రకటనలకు విరామం.. కానీ మహబూబ్‌నగర్‌లో మాత్రం 'వసూల్' దృశ్యం!





**మహబూబ్ నగర్ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వ మున్సిపల్ శాఖ సర్క్యులర్‌లు కొన్ని "ఓనమాలు" లాంటివి ఎవరైనా గుర్తు చేసుకుంటే గుర్తుంటాయి, లేదంటే ఫైల్స్‌లో ధూళి తింటుంటాయి.

ఇక మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ అయితే, ఆ సర్క్యులర్‌లను చదవకుండా, చదివినా చదవలేదనిపించే రీతిలో వ్యవహరించినట్లు కనిపిస్తోంది.

**సర్కులర్ బుట్టలో... యాడ్ బోర్డుల అట్టలో!**

నియమాలు పుస్తకాలకే పరిమితం, ఆచరణ మాత్రం అనుమతుల ఆటగా మారిపోయింది. రాష్ట్ర సిడిఎంఏ జారీ చేసిన సర్కులర్ ప్రకారం ఎలాంటి అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులు పెట్టకూడదని స్పష్టంగా ఉన్నా స్థానిక అధికారుల తీరు చూస్తే, ఆ ఆదేశాలు కాగితంపై మాత్రమే మిగిలిపోయినట్టే కనిపిస్తోంది. ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచినా, సర్కులర్‌కి విలువ లేకుండా ఒకే ఒక ప్రైవేట్ యాడ్ ఏజెన్సీకి దొడ్డి దారుణంగా అనుమతులు ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది. "మున్సిపాలిటీ ఆదాయం పెంచాలి" అన్న పేరుతో తీసుకున్న ఈ నిర్ణయం, వాస్తవానికి మున్సిపాలిటీ ఆదాయానికే గండి కొడుతోంది. ఎమ్ఎన్ఆర్ యాడ్స్ పేరుతో కొందరికి ప్రత్యేక సదుపాయాలు కల్పించి, యాడ్ బోర్డుల వ్యాపారం మొత్తాన్ని కట్టబెట్టిన విధానం, పరిపాలనా నైపుణ్యానికి కాకుండా ప్రైవేటు ప్రయోజనాలకు నిదర్శనంగా నిలుస్తోంది.

**2024 మార్చి 18న రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది**

"ఏ మున్సిపాలిటీ అయినా (జీహెచ్ఎంసీ మినహా) కొత్త ప్రకటనలకు అనుమతులు ఇవ్వకూడదు, పాతవాటిని కూడా పునరుద్ధరించరాదు."అంటే ప్రకటనల ప్రపంచం కొంతకాలం "నిశ్శబ్దంలోకి" వెళ్లాలని చెప్పింది. కానీ మహబూబ్‌నగర్ మున్సిపాలిటీకి మాత్రం ఈ నిశ్శబ్దం నచ్చలేదేమో!జూలై 4న ఎం.ఎన్.ఆర్ ఆర్ట్స్ అనే సంస్థకు చక్కగా ఫీజు ఇన్టిమేషన్ లెటర్ ఇచ్చి, శెట్టి కాంప్లెక్స్, స్టేషన్ రోడ్, ప్రశాంత్ హోటల్ "ఈ మూడు రోడ్లపై 60 పోల్స్ పెట్టండి, మొత్తం రూ.54,000 మాత్రమే" అని పేర్కొంది.మొత్తానికి ప్రభుత్వం "వద్దు" అంటే, వీరు "బాగుంది, వసూల్ చేద్దాం" అని చెప్పినట్టే!

**సర్క్యులర్ అంటే ఆదేశమా... లేక సలహానా?**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం అక్షరాలా ఉన్నా, మహబూబ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్ దానిని "ఒక చిన్న సూచన"లా తీసుకున్నట్లు ఉంది.

ఇలా చూస్తుంటే, మున్సిపాలిటీలు తమకు నచ్చిన సర్క్యులర్‌లను మాత్రమే పాటించే "ఎంపికా నిబంధన" ( సెలెక్టివ్ ఒబెడైన్స్ పాలసీ ) అమలు చేస్తున్నట్టుంది.

**ఫీజు వసూలు కళలో నూతన ఆవిష్కరణ!**

ప్రకటనలు నిలిపి వేయమన్న ప్రభుత్వ ఆదేశాన్ని వసూలు పద్ధతిగా మలచిన ఈ చర్యను "అభివృద్ధి స్ఫూర్తి" అని పిలవాలా, "ధిక్కార ధైర్యం" అని పిలవాలా అనేది పాఠకుల తీర్పు.

ఫీజులు వసూలు చేయడమే కాదు, అధికారిక సంతకాలతో లేఖ జారీ చేయడం మరింత ఆసక్తికరంగా ఉంది. "ప్రభుత్వం చెప్పినది వదిలేసి, మున్సిపాలిటీలు తమదైన పద్ధతిలో వసూలు చేస్తే, చట్టం ఏం చెబుతుంది?" అని ఇకపై "సర్క్యులర్‌లు" అనేవి కేవలం అలంకార పదాల మాదిరిగానే వుండి పోతయా అని ప్రజలు విమర్శిస్తున్నారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ చేసిన ఈ 'ప్రకటనల డ్రామా' రాష్ట్రవ్యాప్తంగా పరిపాలనపై ఉన్న నమ్మకాన్ని ప్రశ్నిస్తోంది. ప్రభుత్వం ఇప్పుడు "ఆదేశాలను పాటించని అధికారులపై చర్యల ప్రకటన!" అనే ఒక కొత్త ప్రకటన చేయాల్సిన సమయం వచ్చింది.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్







**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్28** పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో పీఎం ధన్ ధాన్య కృషి యోజన కమిటీ సభ్యుల తొలి సమావేశం నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సహజ మరియు సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించడం, రైతుల ఆదాయం, గ్రామీణ జీవనోపాధి మరియు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే పథకం ఉద్దేశ్యం అని ఆమె తెలిపారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ప్రణాళిక కంటే ముందుగా జిల్లాలో ప్రస్తుత స్థితిని నిర్ధారించడానికి ఒక బేస్‌లైన్ సర్వే చేపట్టాలన్నారు. ఇందులో 9 అంశాలు ఉంటాయని ఆమె తెలిపారు. (1) జిల్లా సగటు కంటే ఉత్పాదకత తక్కువగా ఉన్న బ్లాక్‌లు / గ్రామాల గుర్తింపుతో పాటు, గణనీయమైన కవరేజ్ ఉన్న ప్రధాన పంటలు, పండ్లు మరియు కూరగాయల వ్యవసాయ ఉత్పాదకత.(2) ఉత్పాదకత తక్కువగా ఉండటానికి గల కారణాల నిర్ధారణ విశ్లేషణ, తద్వారా స్వల్ప, మధ్యస్థ మరియు దీర్ఘకాలిక చర్యలను గుర్తించవచ్చు మరియు కొనసాగుతున్న పథకాలకు జోక్యాలను అనుసంధానించవచ్చు. (3) గిడ్డంగులు, రైపెనింగ్ ఛాంబర్లు, మార్కెట్ యార్డులు మొదలైన వాటితో సహా పంటకోత అనంతర మౌలిక సదుపాయాల అంతరాలను గుర్తించడం.(4) కోల్డ్ స్టోరేజ్, రిఫ్రిజిరేటెడ్ వ్యాన్లు మొదలైన వాటితో సహా కోల్డ్ చైన్ అంతరాలను గుర్తించడం.(5) మత్స్య సంపద మరియు పాల సగటు ఉత్పాదకత మరియు ఏదైనా లోటుకు కారణాలు.(6) కీలకమైన పోషక లోపాలను గుర్తించి జిల్లా యొక్క సాధారణ నేల ఆరోగ్య పటం.(7) జిల్లాలో పండిస్తున్న ప్రధాన పంటలలో ఉద్యానవన విత్తనాలు / మొక్కల పదార్థాల లభ్యతలో ప్రాంతాల వారీగా నిర్దిష్ట అంతరాలు అలాగే తాజా వాతావరణ స్థితిస్థాపక విత్తన అధికారం లభ్యత. (8) జిల్లాలో క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి మరియు ప్రాధాన్యతా రంగ రుణాల స్థాయి మరియు జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యాల సాధనలో లోపానికి కారణాలు.(9) ప్రకృతి వైపరీత్యాలు, పంటల తెగుళ్ళు మరియు వ్యాధులు, పశువుల వ్యాధులు వంటి సున్నితమైన ప్రాంతాల గుర్తింపు అంశాల వారీగా క్షుణ్ణంగా నివేదిక తయారు చేసి అందుకు తగిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. బేస్‌లైన్ సర్వే, దయాగ్నస్టిక్ విశ్లేషణ ఆధారంగా, జిల్లా వ్యవసాయ-వాతావరణ ప్రాంతం వనరులకు అనుగుణంగా సమగ్రమైన %ల% స్థిరమైన వ్యవసాయం, అనుబంధ రంగ అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆమె చెప్పారు. పంట తీవ్రత, ఉత్పాదకత, పంటకోత అనంతర మౌలిక సదుపాయాలు, ఉద్యానవన/మత్స్య పరిశ్రమ/పశు పోషణ మరియు రుణ ప్రవాహానికి వైవిధ్యీకరణతో ముడిపడి ఉన్న బడ్జెట్ ఫలిత ఆధారిత లక్ష్యాలు ఉంటాయని, ఐదు సంవత్సరాల ఫలితాన్ని సాధించడానికి అవసరమైన వివిధ పథకాల భౌతిక లక్ష్యమని, ఈ లక్ష్యాలను భౌతిక ఆర్థిక పరంగా ఐదు సంవత్సరాల వార్షిక లక్ష్యాలుగా విభజించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకు ముందు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ, మత్స్య, అగ్రికల్చర్ జిల్లా సహకార సంస్థ అధికారులతో ఆయా శాఖలలో కొనసాగుతున్న ప్రస్తుత అభివృద్ధి పనులు, పథకాల అమలు గురించి అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు ఉత్పత్తి దారుల సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు దోహద పడుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. అయితే రెండు రోజుల్లో బేస్ లైన్ సర్వేతో కూడిన ప్రణాళికను సిద్ధం చేయాలని, అలాగే దాక్యుమెంటరీని కూడా రూపొందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆ పథకం నోడల్ అధికారి సాయి బాబా, డీఆర్డీఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, నాబార్డ్ జిల్లా మేనేజర్ షణ్ముఖ చారి, ఎల్ డి ఎం విజయ్ కుమార్, నీటిపారుదల శాఖ ఈ. ఈ. బ్రహ్మానందరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రమణారావు,పశుసంవర్ధక శాఖ అధికారి అనిరుద్, కేవీకే శాస్త్రవేత్తలు రాజేంద్ర కుమార్ రెడ్డి, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి: జిల్లా కలెక్టర్ బిఎంసంతోష్



**గద్వాల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల ఈవీఎం గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కురుమూర్తి రాయుని ఉద్దాల ఉత్సవం



**అడ్డాకుల. అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** పేదల తిరుపతిగా పేరుగాంచినకురుమూర్తి రాయుని ఉద్దాల ఉత్సవం మంగళవారం వేలాదిమంది భక్తుల మధ్య కన్నుల పండుగ కొనసాగింది. చిన్న చింతకుంట మండలం పల్లమరి గ్రామంలో ఉద్దాల చాట ప్రత్యేక పూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొనగా, మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత పాల్గొని ఉద్దాల చాటను దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారి ఉద్దాలను ఊరేగింపుగా కురుమూర్తి గుట్ట దగ్గరికి తీసుకువెళ్లి ఉద్దాలమండపంలో ఉంచారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, భక్తులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### - కోస్గి పట్టణ అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష










**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్28:** కోస్గి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కడ, టీయూఎఫ్ఐడీసీ నుంచి మంజూరైన రూ.350 కోట్ల నిధులతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ కోస్గి మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ అభివృద్ధి పనులపై ప్రజా ఆరోగ్య శాఖ,మున్సిపల్, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. పట్టణంలో నిర్మించే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ,తుఫాను నీటి కాలువలు, ప్రధాన లింక్ రోడ్లు, అంతర్గత సిసి రోడ్లు, నీటి సరఫరా పైపు లైన్ల పనుల పురోగతి పై చర్చించారు. ప్రస్తుతం వాటి నిర్మాణ పనుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని మూడు జోన్లుగా విభజించి చేపడుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఈ ఈ విజయ్ భాస్కర్ గూగుల్ మ్యాప్ తో కోస్గి పట్టణ స్వరూపం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించే మూడు జోన్ల గురించి మ్యాప్ ద్వారా కలెక్టర్ కు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం కలెక్టర్ పట్టణంలో యుజిడి లేయింగ్ ఏరియా, డంపింగ్ యార్డ్, ప్రధాన లింక్ రోడ్లు, సైన్స్ మ్యూజియం, బిసి కాలనీలోని పార్కుల ప్రతిపాదిత స్థలాలను పరిశీలించారు. స%త%పల్లి శివాలయం ఆలయ ప్రాంతాన్ని సందర్శించారు. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని, ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా మున్సిపల్, ప్రజా ఆరోగ్య శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, ఇంజినీర్ జ్ఞానేశ్వర్, వర్క్ ఇన్స్ పెక్టర్ బాల్ రామ్ పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 28 అక్టోబర్ (ప్రజా జ్యోతి)** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని నారాయణ పేట ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు విజయ్ దామోదర్ రెడ్డి తెలిపారు.ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే నవంబర్ 1వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ను సందర్శించి ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సిందిగా ఒక ప్రకటనలో తెలియ చేశారు.

## మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



**గద్వాల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):** గద్వాల పట్టణం లో వడ్డే వీధిలో నివాసం ఉంటున్న వడ్డే వెంకటన్న 60 సంవత్సరాలు, షుగర్ వ్యాధితో ఇతనికి కాలు తీసివేయడం జరిగింది.గతంలో మేస్త్రిగా పనిచేసేవారు.ప్రస్తుతం ఏమి పని చేయలేని స్థితిలో ఉన్న వడ్డే వెంకటన్న కు గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు 2 జతల బట్టలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ బాలచంద్రుడు పాటు వారి సిబ్బంది రమేష్ మరియు 27వ వార్డు కృష్ణ ఉన్నారు.

## తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి: కలెక్టర్ బియం సంతోష్



**గద్వాల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):** తుపాను ప్రభావం వల్ల రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.రైతులు ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు.తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ,అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు.రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.

## బాధితుడిని పరామర్శించిన దోకూర్ పవన్ కుమార్ రెడ్డి



**అడ్డాకుల. అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రానికి చెందినవారు బిజెపి కార్యకర్త కావలి రవికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. బిజెపి నాయకులు, మహబూబ్నగర్ పార్లమెంట్ కన్వీనర్ దోకూర్ పవన్ కుమార్ రెడ్డిహోమంగళవారం రవి కుమార్ ను పరామర్శించారు. అనంతరం పెద్ద మునుగల్ చెడ్ గ్రామంలో దోకూరు పవన్ కుమార్ రెడ్డిని బిజెపి నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గట్టు మల్లేష్ గౌడ్, సురేందర్ రెడ్డి, రమేష్, శ్రీనివాసరెడ్డి,రవీందర్ రెడ్డి, ఈశ్వర శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు: షి టీమ్ పోలీసులు

### బూనీడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన సదస్సు







**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్28:** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం బూనీడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్,మహిళా భద్రత,బాలికల విద్య, లింగ సమానత్వం, సైబర్ నేరాలు, డ్రగ్స్ వ్యసనం నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిషేధం, మరియు సమాజంలో యువత పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి లు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఎదిగి సమాజానికి మంచి మార్పు తీసుకురావాలని, చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.అలాగే మహిళా భద్రత కోసం ఎవరైనా వేధింపులకు గురి చేసిన, ర్యాగింగ్ చేసిన వెంటనే షి టీమ్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100మరియు 112 ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్స్, విద్యార్థులు మరియు షి టీమ్ పోలీసులు పాల్గొన్నారు.

# మహిళలకు రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన ఎంతో అవసరం

**వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ**






**హనుమకొండ 28 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** రెనోవా బన్ను క్యాన్సర్ హాస్పిటల్స్ మంగళవారం నిర్వహించిన వాకథాన్ లో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తులకు పండ్లను అందించారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ మాట్లాడుతూ.. క్యాన్సర్ మహమ్మారి ని ముందే గ్రహించగలిగితే, దాని నివారణ సులభ తరం అవుతుందని, తద్వారా ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చని తెలిపారు. సరైన అవగాహన లేక మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారని, భయం కన్నా ప్రాణం విలువైనదని తెలిపారు. క్యాన్సర్ చికిత్సలకు నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య సదుపాయాలతో క్యాన్సర్ ను మొదటి దశలోనే ఆపడం సులభతరమని పేర్కొన్నారు. క్యాన్సర్ మహమ్మారి నుండి కోలుకున్న వారిని ఉదాహరణగా తీసుకొని ధైర్యంగా ఉండాలని తెలిపారు. క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండి, సరైన నియమ నిబంధనలు పాటిస్తే క్యాన్సర్ను ఎదుర్కొనవచ్చును అని తెలిపారు. రెగ్యులర్ గా పరీక్షలు చేయించుకోవడం మనకి, మన కుటుంబానికి మనం ఇచ్చే గొప్ప బహుమతిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస.సుధీర్, రెనోవ బన్ను క్యాన్సర్ హాస్పిటల్ నుండి డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శివకుమార్, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ తరుణ్ రెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ములుగు రోడ్డు నుండి హనుమకొండ చౌరస్తా వరకు ర్యాలీగా వాకతాన్ నిర్వహించడం జరిగింది.

# కార్తీక మాసం మన గుడి కార్యక్రమం

**– మనగుడి ఫ్లెక్సీ నీ భువనేశ్వరి మాత దేవాలయంలో ఆవిష్కరణ**



**హనుమకొండ 28 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** ఆధ్యాత్మికంగా ఎంతో శ్రేష్టమైన కార్తీక మాసంలో ' మన గుడి' కార్యక్రమంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం –హనుమకొండ ఆధ్వర్యంలో రామ్ నగర్ లోని భువనేశ్వరి మాత దేవాలయంలో ఈనెల 30 వ తేదీ నుండి నవంబర్ 4 వ తేదీ వరకు కార్తీక మాస మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు టిటిడి ప్రతినిధి రామ్ రెడ్డి కృష్ణమూర్తి తెలియజేశారు. ఈరోజు ఉదయం దేవాలయ కమిటీ చైర్మన్ మోతుకూరి రామేశ్వరరావు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి ఆయన ఉత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీ ని భువనేశ్వరి మాత దేవాలయం ప్రాంగణంలో ఆవిష్కరించారు. కార్తీకమాసంలో ధర్మాచరణ గురించి కార్తీక పౌర్ణమి విశిష్టత మున్నగు అంశాలపై ఆయా తేదీలలో సాయంత్రం 6:30 గంటల నుండి ప్రముఖులచే ప్రవచనాలు, సామూహిక విష్ణు – శివ స్తోత్ర పారాయణములు ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని రామ్ రెడ్డి కృష్ణమూర్తి వివరించారు. ఈ ఉత్సవాల లో బ్రహ్మశ్రీ. డాక్టర్. గిరిజా మనోహర్ బాబు, తెన్నేటి వసుంధర మరియు బ్రహ్మశ్రీ. వంగల సోమయాజులు వంటి సాహితీ దిగ్గజాలచే ప్రవచనాలు చేయించడం ప్రశంసనీయమని ఆలయ కమిటీ చైర్మన్– మోతుకూరి రామేశ్వరరావు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎంతో ఉత్కృష్టమైన కార్తీక మాస ఉత్సవాలు భువనేశ్వరి మాత దేవాలయంలో నిర్వహించే అవకాశం కల్పించడం హర్షనీయమని–ఈ ప్రవచనాల కార్యక్రమాలలో కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమాల సమన్వయకర్త గుండవరం విధు మౌళి ఆకాంక్షించారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు అర్చకుని సారంగా చారి, పదాల సారంగపాణి, బోయినపల్లి ప్రభాకరరావు, శ్రీమతి. పద్మజ, నరసింహారెడ్డి, గట్టు సత్యనారాయణ, నామా రాజేందర్, భద్రకాళి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు– శ్రవణ్ రెడ్డి, ఆలయ కార్యక్రమాలలో సహకరిస్తున్న అంబటి నరసయ్య, తాడూరి సుధాకర్, ఆలయ అర్చకులు– బ్రాహ్మణపల్లి శంకర్ శర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతోనే జాతర విజయవంతం

**అగ్రంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**




**ఆత్మకూరు, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** అన్ని శాఖలు సమన్వయంతో పని చేసినప్పుడే జాతర విజయ వంతం చేసి, భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌక ర్యాలు మెరుగు పడుతాయని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆత్మ కూరు మండలం అగ్రంపాడు గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెల ప్రాంగణంలో అగ్రంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకముందు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతర సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు. అమ్మవార్లని గద్దెల మీదికి తీసుకవచ్చే సందర్భములో జాతరలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగ కుండా శాంతి భద్రతల పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. త్రాగునీరు, క్లోరినేషన్ చేయుట, 108 వాహనం అదుబాటులో ఉంచుట, జాతరలో వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు. భక్తుల వాహనాలు పార్కింగ్ చేయుటకు స్థలం, చలవ పందిళ్ళు, క్యూలైన్స్, భోజన సౌకర్యం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయటం తదితర అంశాలపై చర్చించారు. చేతి పంపులు మరియు బోర్వెల్స్ రిపేర్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, రోడ్ల పక్కన చెట్లను తొలిగించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయడం దేవాలయ జాతర ప్రాంగణము, వాహనాలు పార్కింగ్ స్థలములలో లైటింగ్ ఏర్పాటు మరియు అమ్మవార్ల గద్దెల చుట్టూ లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేయటం నిరంతర విధ్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ పి నారాయణ, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సునీత, ఈవో నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- రాయపర్తి మండలం లో 47 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం**
**- జిల్లాలో మొత్తం మొత్తం కొనుగోలు కేంద్రాలు 109 - దళారులను నమ్మి ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దు**
**- 17 % లోపు తేమ ఉన్న ధాన్యాన్ని విక్రయించుకోవాలి - ధాన్యాన్ని తూకం వేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ, సన్నధాన్యానికి 500 బోనస్**
**- ధాన్యాన్ని ఆరబెట్టి ప్యాడి క్లీనర్ తో శుభ్రం చేసి తాలు లేని వరి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకు రావాలి. - ఏఎంసి ఇల్లంద మార్కెట్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి**





**రాయపర్తి అక్టోబర్ 28 ప్రజాజ్యోతి :** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసి ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని రాగన్న గూడెం, గణేష్ కుంట తండా, మహబూబ్ నగరం, బంధనపల్లి, కొత్తూరు,ఏ.కే తండా, సూర్యా తండా, పెరక వేడు, కొండాపురం, ఊకళ్ళు, గట్టికల్లు, పానిష్ తండా గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి డిపిఎం దాస్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా రైతన్నల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని ఆయన అన్నారు. మొత్తం వరంగల్ జిల్లాలో 109 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగ ఒక్క రాయపర్తి మండలంలోనే 47 కేంద్రాలను ఏర్పాటు చేసి రైతన్నలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని రైతన్నలకి ఇబ్బంది పడకుండా మండలంలో రైతులకు వెంటవెంటనే కాంటాలను పెట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రతి ఒక్క రైతు తాము కష్టపడి ఆరుగాలం పనిచేసి పండించిన ధాన్యాన్ని ఆరబెట్టి 17% లోపు మాయిశ్చర్ ఉండేలా చూసి ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రం చేసి తాలులేని వరి ధాన్యాన్ని విక్రయించుకుని లబ్ధి పొందాలని అన్నారు. వరి ధాన్యం కాంటాలు అయిన 48 గంటలలోపు రైతుల ఖాతాల్లో క్వింటాకు 500 సన్నబియ్యానికి బోనస్ తో పాటు ఏ గ్రేడ్ ధాన్యానికి 2389 రూపాయలు క్వింటాల్ చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుంద న్నారు. రెండవ గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు చెల్లిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులను చేయవద్దన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే సమస్యను పరిష్కారం చేయడం జరుగు తుందన్నారు. నిర్వాహకులు రైతులకు అందుబాటులో ఉండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ధాన్యం సంచిని 41 కిలోలకు కాంటా పెట్టాలన్నారు. వరి ధాన్యం వర్షానికి తడవకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని టార్పాలిన్ సీట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైతుల కాంటాలను పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,ఎనగందుల మురళి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చెవ్వు కాశీనాదం, మాజీ సర్పంచ్ రెంటాల గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఆకుల సురేందర్రావు, ఇల్లెందుల భగవాన్, నాగేశ్వరరావు, భూక్య పరమేష్, తీగల సాయిలు, బూడిద రవి, పెండ్లి మొగిలి, అధికారులు డిపిఎం దాసు, ఏపిఎం రవీందర్, ఆయా గ్రామాల కార్యదర్శిలు మహేందర్ తదితరులు తదితరులు రైతులు మహిళా సంఘాల సభ్యులు మహిళా సంఘాల నిర్వహకులు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి



**టేకుమట్ల అక్టోబర్ 28 ప్రజాజ్యోతి :** మండలంలోని ఆరెపల్లి గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ పోతుగంటి లింగారావు ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి పార్టీ అండగా ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా పార్టీకి లింగారావు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వారి వెంట బిజెపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు, జిల్లా సీనియర్ నాయకుడు కూర సురేందర్ రెడ్డి,ఎడ్ల రాజు,సీనియర్ నాయకులు మేకల వీరారెడ్డి తదితరులుఉన్నారు.

# హసన్‌పర్తి మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**హసన్‌పర్తి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి, పెంబర్తి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరు కాంతమ్మ (పూల), ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి, యువ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సౌరం చరణ్ తేజ, మడిపల్లి మాజీ సర్పంచులు శ్రీరాములు, చిర్ర విజయ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు మహేందర్, కాంగ్రెస్ నాయకులు సంతోష్, కొయ్యడ సునీల్, సౌరం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలు సమయానికి ప్రారంభం కావడం ఆనందకరమని తెలిపారు. రైతులు తమ పంటను సకాలంలో విక్రయించి లాభం పొందాలని సూచించారు. అధికారులు రైతులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

# ఎంజెపి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**– పాఠశాలలో వసతులను గురించి ఆరా తీసిన కలెక్టర్**





**ఆత్మకూరు, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ లోని విట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో కొనసాగుతున్న పెద్దాపూర్ కు సంబంధించిన మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 8,9,10వ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారి విద్యా ప్రగతిని, పాఠశాల వసతులను గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలోని కిచెన్ షెడ్ ను పరిశీలించి వంట నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ తనిఖీ సమయంలో ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమయస్ఫూర్తితో యువకుని ప్రాణాన్ని కాపాడిన ఎస్సై అక్కినే పల్లి ప్రవీణ్ కుమార్





**ఎల్కతుర్తి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** సమయస్ఫూర్తితో యువకుని ప్రాణాన్ని కాపాడిన పోలీస్ సిబ్బంది. వివరాల్లోకి వెళితే ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన లొల్లేటి విశ్వతేజ 18 సంవత్సరాలు, భూ బదలాయింపు విషయంలో, తమకు న్యాయం జరగడం లేదంటూ చింతలపల్లి లోని వాటర్ ట్యాంక్ ఎక్కి పెట్రోల్ మీద పోసుకొని అంటించుకోవడానికి ప్రయత్నం చేయగా సంఘటన స్థలానికి వెళ్లిన ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ సిబ్బంది బక్కయ్య, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి లు గంటపాటు బుజ్జగించి వాటర్ ట్యాంక్ నుండి దిగేలా చేశారు. అనంతరం ఎస్సై యువకున్ని తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చి అతని తల్లి అరుణకు అప్పగించారు. యువకుని ప్రాణాన్ని కాపాడిన ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ సిబ్బంది వెంకటరెడ్డి బక్కయ్యలను భాస్కర్ రెడ్డి లను సీఐ పులి రమేష్ అభినందించారు. మండల ప్రజలు సైతం పోలీసుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కి తరలింపు

**– పలు కేసులలో కోర్టుకు హాజరు కాని వ్యక్తులు**
**– మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచిన – ఎస్ఐ రమేష్**

**పలిమెల అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం లో పలు కేసులలో కోర్టుకు హాజరు గాని ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కు తరలించమని ఎస్సై రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని సర్వేపేట గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మయ్య మరియు బౌతు వెంకటయ్యలు వారి మీద ఉన్న కేసులకు కోర్టులో హాజరు కానందున మెజిస్ట్రేట్ వారి మీద వారెంట్ జారీ చేయడంతో వారిని పట్టుకుని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారిని రిమాండ్ చేస్తూ పరకాల సబ్ జైలుకు తరలించడం జరిగిందని ఒక ప్రకటనలో ఎస్ఐ రమేష్ తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై అవగాహన అవసరం

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**వరంగల్ జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** మంగళవారం కలెక్టరేట్‌లో విజిలెన్స్ ఎన్ఫోర్డిమెంట్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వ చూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు విజిలెన్స్ మనందరి బాధ్యత అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పై అవగాహన కల్పించడం, అటవీ శాఖ సహకారంతో విజిలెన్స్ అంశంపై విరివిగా మొక్కలు నాటడం, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులలో నైతిక పద్ధతులు, పారదర్శకతను ప్రోత్సహించడం, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, విజిలెన్స్ ఉద్యోగులు, విద్యార్థులతో వాకథాన్, ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై విద్యార్థులచే క్విజ్ పోటీలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్రత, పారదర్శకతను ప్రోత్సహించడం లో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులను పాల్గొనేలా చేయడం. అవినీతి అవకాశాలను తగ్గించడానికి వ్యవస్థలు, ప్రక్రియలను బలోపేతం చేయడం అవినీతి రహిత సమాజం కోసం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. దేశ సమగ్రత, చేసే పనుల్లో పారదర్శకత, జవాబుదారీ తనం, సంక్షేమ పథకాలను ప్రజలకందించి వాటి అమలు సక్రమంగా అమలయ్యేలా చూడడం, వాటిపై మరింత దృష్టి సారించాలన్నారు. అయితే ప్రజలకు జవాబు దారీతనంగా ఉన్నప్పుడు చేసే పనికి సార్ధకత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ విధుల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలని, అవినీతికి అవకాశం ఇవ్వరాదన్నారు. ఎక్కడ అవినీతి ఉంటుందో ఆ వ్యవస్థకే వేరు కుళ్లు సోకిన విధంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. అందుకు అవకాశం ఇవ్వకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ద్వారా రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, విజిలెన్స్ ఎన్ఫోర్డిమెంట్ ప్రాంతీయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి

**– సిపిఎం జిల్లా నాయకులు ఈసంపల్లి బాబు**



**చెన్నారావుపేట అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 259 /1/1 లో ని లింగగిరి శివారులో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు చెన్నారావుపేట తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కి మెమోరాండం ఇచ్చినారు ఈ సందర్భంగా శ్రీ బాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని కానీ ఈ స్థలాన్ని కాజేయడం కోసం ప్రైవేట్ వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో కానాపురం మండలం రంగపురం గ్రామానికి చెందిన అజయ్ అనే వ్యక్తి గుడిసెలను కూల్చివేసి కాలబెట్టిందని ఇది చాలా దుర్మార్గమైన విషయం అని అన్నారు ఇట్టి విషయాన్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి పోతే పోలీసులు ఫిర్యాదు స్వీకరించక పోవడం మరి దారుణం అన్నారు కావున ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి పేదలపై దాడి చేసిన అజయ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పేదలకు రక్షణ కల్పించి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేసి ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నెక్కొండ ఏరియా కార్యదర్శి నవీన్ల స్వామి ఏరియా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ఏరియా కమిటీ సభ్యులు మొగులూరు శారద గుడిశవాసుల నాయకులు మాదారం శ్రీనివాసు మాదారపు నరసయ్య పాలకుర్తి వెంకన్న కాట స్వామి వెంకటమ్మ తదితరులు పాల్గొని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు.

## పవిత్ర కార్తీకం - ఆయప్ప ఆలయం లో మహా అన్నదానం

### 3వేల మంది స్వాములకు అన్న ప్రసాద వితరణ

మిర్యాలగూడ, అక్టోబర్ 28,( ప్రజాజ్యోతి ):
పవిత్ర కార్తీక మాసం శుభవేళ మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మండల కాల అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో





భాగంగా మంగళవారం 7 వ రోజు సుమారు 3,000 మంది స్వాములకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,మాధవి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వాములకు మండల కాల అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్వామివారికి నైవేద్యాన్ని వార్డ్ ఇన్చార్జిలు. బల్గురు శ్రీనివాస్. గొట్టిముక్కల లక్ష్మణ్. సోమ గాని శ్రీనివాస్,సిద్దు నాయక్ లు పూజలో పాల్గొని నైవేద్యం సమర్పించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావు. గురుస్వాములు నాయుడు, నాగరాజు, అశ్వన్ మిత్ర. భాస్కర్ రావు,శేఖర్,శ్యాంసుందర్ రెడ్డి, యశ్వంత్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## హరి మిత్రమండలి ఆధ్వర్యంలో అన్నదానం

కోదాడ టౌన్,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు



పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల కొరకు కామ్రేడ్ చిల్లంచర్ల హరి కిషన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం, శివకోటి సుభద్ర దేవీల జ్ఞాపకార్థం హరి మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, బ్యాటరీ చారి, శేషు, మిత్రమండలి సభ్యులు గుడుగుంట్ల శంకర్, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, రంగారావు, పుల్లయ్య, శివకోటి వెంకటేశ్వరరావు, మల్లికార్జున రావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కోదాడ టౌన్,అక్టోబర్ 28 ( ప్రజా జ్యోతి):
కోదాడ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గత వారం రోజులుగా భారీ



ఈదురుగాలులు, అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడలో ఆయన వ్యవసాయ అధికారులకు వినతిపత్రాన్ని ఇచ్చి మాట్లాడారు. వరి పంట కోతకు రాకముందే సుమారు 5 వేల ఎకరాల్లో నేలకు ఒరిగిందని దీనితో ధాన్యం తలుగా మారి ఎకరాకు పది బస్తాలు దిగుబడి రావడం కూడా కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో నష్టపోయిన రైతులను సర్వే చేయించి ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ధర్నాలు, ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# బదిలీ చేసినా తీరుమారని కార్యదర్శి వ్యవహారం

### రికార్డులు అప్పగించకుండా గదికి, బీరువాకు తాళాలు.. కుర్చీకే పరిమితం అయిన కొత్త కార్యదర్శి

మిర్యాలగూడ, అక్టోబర్ 28( ప్రజాజ్యోతి ):
ఉద్యోగ భాద్యతలు నిర్వహించినంత కాలం అనేక ఆరోపణలు ఎదుర్కొన్న అధికారిణి, ఉన్నతధికారులు చర్యలు చేపట్టి బదిలీ పేరుతో జిల్లా కార్యాలయానికి ఆటాచ్ చేసినా తీరు మార్చుకోక కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారికి రికార్డులు అప్పగించకుండా అంతా నా ఇష్టం అన్నట్లుగా వ్యవహారిస్తుంది. దీనికి కొందరు అధికారుల అండదండలు ఉండటం తో పట్టించుకునే నాధుడు కరువయ్యారు. ప్రజలు మాత్రం అనేక ఇబ్బదులు పడుతున్న పరిస్థితి వుంది. మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామ కార్యదర్శి గా పనిచేసిన సోమిడి గాయత్రి వ్యవహారం ఇప్పుడు మండలం లో చర్చనీయశంగా మారింది. విధుల్లోపనిచేసినంతకాలం గ్రామస్తుల నుండి అనేక ఆరోపణలు వచ్చాయి. అసైన్డ్ భూములను పంచాయతీ రికార్డులకు ఎక్కించారని, వెంచర్ల వద్ద గ్రామ పంచాయితీకి దక్కాల్సిన భూమి వ్యవహారం లో అవక తవకలు జరిగాయని, ఒక వర్గానికి పనులు చేస్తూ అవినీతి కి పాల్పాడుతున్నారనే ఆరోపణలు గతం లో వెలుగు చూశాయి. పలుమార్లు ఈ వ్యవహారం పత్రికలకు ఎక్కిన పరిస్థితి ఉండేది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల




మేరకు ఈనెల 13వ తారీకున సదరు గాయత్రి ని డిపిఓ ఆఫీస్ కి అటాచ్ చేస్తూ బదిలీ చేయడం జరిగింది. ఆమె స్థానంలో పంచాయతీ కార్యదర్శిగా కోడిరెక్క శైలజ ను అధికారులునియమిం చారు. కానీ నాటినుండి గ్రామపంచాయతీ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను శైలజకు అప్పగించకుండా గాయత్రి రికార్డ్ రూమ్ కు, బీరువాలకు తాళాలు వేసుకుని వెళ్లిపోవడం గమనార్హం. దీంతో కొత్తగా బాధ్యతలు చేపట్టిన శైలజ కుర్చీకి పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. వివిధ ధ్రువీకరణ పత్రాల నిమిత్తం ప్రజలు వస్తూ ఉండటంతో వారికి సమాధానం చెప్పలేక నానా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుందని శైలజ వాపోయారు. ముఖ్యంగా కోర్టు జమానత్ కోసం ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో నిత్యం తనపై గ్రామస్తులు వాదోపవాదానికి దిగుతున్నారని, ఈ విషయంపైఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శైలజ తెలిపారు. బదిలీ అయిన తర్వాత కూడా పంచాయతీకిసంబంధించిన లావాదేవీల రికార్డులు అప్పగించకపోవడం, ఆన్లైన్ పోర్టల్ లాగిన్ లో కూడా ఇప్పటికీ గాయత్రి ఫోన్ నెంబర్ ఉందని గ్రామస్తులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో చేసిన తప్పులు, అక్రమాలుబయటపడకుండా



సరిదిద్దుకునేందుకే ఇప్పటివరకు రికార్డులు అప్పగించడం లేదని గ్రామస్తులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. సదరు కార్యదర్శి గాయత్రికి మండల స్థాయి అధికారులు కొందరు అండదండగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**మెమో ఇచ్చాం, ఉన్నతధికారులకు పిర్యాదు చేశాం :ఎంపీఓ**



అవంతిపురం పంచాయతీ కార్యదర్శి వ్యవహారంపై ఎంపిఓ ఎం. రమేష్ ను వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, సదరు గాయత్రికి ఇప్పటికే మెమో జారీ చేశామని, ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, వారి ఆదేశాలతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యార్థుల హాజరుశాతం 70% ఉంటేనే పరీక్షకు అనుమతి ..

### డిఐఈఓ భాను నాయక్

నడిగూడెం, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమం




తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని 70 శాతం హాజరు ఉన్న విద్యార్థులని పరీక్ష తేదీ చెల్లించుటకు అనుమతించడం జరుగుతుందని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి భాను నాయక్ విద్యార్థులకు తెలిపారు మంగళవారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదైన ప్రతి విద్యార్థి కళాశాలకు హాజరుకావాలని నవంబర్ 1 నుంచి నిర్వహించే 90 రోజుల వార్షిక ప్రణాళికలో విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొని పరీక్షలకు సంసిద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో పరీక్షలకు అనుమతించడం జరగదు అన్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో డిఐఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కళాశాలకు హాజరయ్యేలా అధ్యాపకులు చొరవ తీసుకోవాలని , కళాశాలకు రానీ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి కళాశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి కళాశాలకు ఇంటర్ బోర్డు డిజిటల్ బోర్డులను మంజూరు చేస్తున్నందున వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాలలో విద్యార్థుల నమోదు కోసం కళాశాల పరిధిలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లి కళాశాలలో ఉన్న సౌకర్యాలు వసతులు గ్రూపులు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించి వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్లో చేరేలా ప్రోత్సహించాలన్నారు . ప్రతి అధ్యాపకుడు ఒక పాఠశాలను దత్తత తీసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మొంథా తుపాను ప్రభావం

### పట్టణంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కాలనీలలో రోడ్లు నిర్మానుషం

నాగార్జునసాగర్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి
మొంథా తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్తో పాటు తెలంగాణ,ఒడిశాలపై కూడా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికా రులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పట్టణంలో మొంథా





తుపాను ప్రభావం నెలకొంది, నాగార్జునసాగర్ లో సోమవారం సాయంత్రం నుంచి ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు స్తంభవించింది పట్టణంలో ఓ మోస్తారుగా చినుకులు ఈదురు గాలులు వేస్తున్నాయి మంగళ వారం,ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్తిగా తుఫాను ప్రభావం కొనసాగు తుంది,తుఫాను ప్రభావం ఇంకా కొనసాగే అవకాశం ఉంది కాబట్టి పట్టణ ప్రజలు అత్యవసరమైతే తప్ప లేకుంటే బయటకు రావడం లేదు.చలిగాలులు తుఫాన్ ప్రభావంతో నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ పైలాన్ కాలనీలో వాతావరణం చల్లబడటంతో చలిగాలితో కూడిన వర్షం వస్తుండడంతో ప్రజలు బయటకు రావాలంటే ఇబ్బంది పడుతున్నారు అవసరం ఉంటే తప్ప లేకుంటే బయట కూడా రావడం లేదు.రోడ్లన్నీ కూడా నిర్మానుషంగానే కనిపిస్తున్నాయి.

## ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయండి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించడం లేదు
### తాసిల్దార్ కు కాంగ్రెస్ నాయకుల వినతి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి) :
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మూతపడిన ఆధార్ కేంద్రాన్ని మళ్లీ ప్రారంభించాలని, సమయపాలన పాటించని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని మండల తాసిల్దార్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆధార్ సెంటర్ లేకపోవడంతో మండలంలోని 31 గ్రామ పంచాయతీల ప్రజలు నిత్యం ఆధార్ కార్డుల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్త కార్డులు పాత కార్డులలో తప్పులను సరి చేయడం కోసం ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎవరూ పట్టించుకోవడంలేదని తెలిపారు. తక్షణం ఆధార్ కేంద్రాన్ని మళ్లీ ప్రారంభించాలని కోరారు. అలాగే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించడం లేదని,



ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందడం లేదని ఆరోపించారు. అనేకమంది ప్రజలు గిరిజన ప్రాంతాల నుండి వచ్చిన వారికి వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, డిసిసిబి మాజీ డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎండి అక్బర్ అలీ, నాయకులు ఉప్పల నాగరాజు, కొండా నవీన్, అంతటి స్వామి గౌడ్, వలిగొండ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక మహాసభకు కదిలిన గౌడ సంఘం నాయకులు

ఆత్మకూరు ఎం, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం నుండి గౌడ సంఘ నాయకులు ఉత్సాహంగా బయలుదేరారు. చౌటుప్పల్ మండలంలోని ఎస్.ఎం.రెడ్డి గార్డెన్లో ఈరోజు జరుగుతున్న తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం నాలుగో మహాసభకు హాజరుకావడానికి ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద బృందం కదిలింది.
ఈ సందర్భంగా మండలం గౌరవ అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండెగాని ఐలయ్య గౌడ్, డైరెక్టర్ లోడి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పొనగాని జహంగీర్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బూడిద శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాల జోలికి వెళ్లదు

### పాటల ద్వారా విద్యార్థులకు కళాకారుల సూచన

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి) :
విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని యాదాద్రి జిల్లా ప్రభుత్వ సాంస్కృతిక కళాకారులు తమ పాటల ద్వారా విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ తో పాటు స్థానిక చౌరస్తాలో కళాకారులు పాటలు పాడారు. విద్యార్థులు యువకులు మత్తు పదార్థాలను వాడకూడదని తమ భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తు కోసం మంచి లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలని పాటల ద్వారా కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## చౌట్‌పల్లిలో కోటిలింగేశ్వర స్వామికి నాగవెల్లి మహోత్సవం




**కమ్మర్ పల్లి అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి)** కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామంలో ఉమా పార్థివ కోటిలింగేశ్వర స్వామి కి నాగవెల్లి మహోత్సవాలు నాలుగవ రోజు భక్తి శ్రద్ధలతో ఆలయం వద్ద స్వామి వారికి సోమవారం నాడు పురోహితులు గంగ ప్రసాద్, భువన దీక్షితులు, ఆధ్వర్యంలో కన్నుల పండుగగా సాగింది. ప్రభాత వేళ భక్తుల మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రాంగణం మార్మోగనుంది. అనంతరం దేవస్థానంలో త్రిశుల మహోత్సవం, గుర్రం పైనా ఊరేగింపు, పుష్ప యాగం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది,సాయంత్రం శివ మాల భక్తులు రథం చుట్టూ,ఓం నమశ్శివాయ" నినాదాలతో రతమంత్ర పఠనం,హారతి సేవలు,అన్నప్రసాద వితరణ వంటి విశిష్ట కార్యక్రమాలు జరిపారు. భక్తుల సౌకర్యార్థం నీటి, విద్యుత్,సదుపాయాలు కల్పించామని తెలిపారు. కోటిలింగేశ్వర ఆలయం పరిసరాలు దీపాలతో,పుష్పాలతో అలంకరించబడటంతో ప్రాంతమంతా ఉత్సవ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి ప్రాణవేశ్వరి, రాజేశ్వరి, భువనేశ్వరి, జ్ఞానేశ్వరి, రాజ గౌతమ్, నలేష్ శర్మ, సాయి శ్రీ వాణి, సతీష్. శివ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో డోన్కల్ నుండి కొట్టాలపల్లి వరకు రోడ్డు వేయించిన రోహిత్ గౌడ్



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 28** ఇందల్వాయి మండల కేంద్రంలోని. దొనకల్ గ్రామానికి చెందిన రోహిత్ గౌడ్. తన సొంత ఖర్చుతో. 50.000 వేలు పెట్టి మట్టి రోడ్డు వేయించడం అయినది. అకాల వర్షానికి రోడ్డు చెడిపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడడం గ్రహించి. రోహిత్ గౌడ్ చలించిపోయి సొంత ఖర్చుతో జెసిపి పెట్టి రోడ్డు మరమ్మతులు చేయించడం జరిగింది. అనంతరం రోహిత్ గౌడ్ మాట్లాడుతూ. గౌరారం డోన్కల్ కొట్టాలపల్లి రామారెడ్డి వెళ్లే ప్రజలు పడే ఇబ్బందులు చూడలేక ఇది చేయించానని రోహిత్ గౌడ్ అన్నారు. అప్పట్లో మా తాత బాల గౌడ్. కూడా ప్రజలు అంటే చాలా ఇష్టంగా భావించేవాడు. అందుకనే నేను కూడా మా తాత అడుగుజాడల్లో నడిచి ప్రజలకు సేవ చేసుకోవాలని నా యొక్క ఆశ. ఈ యొక్క ఆశను ప్రజలు స్వీకరిస్తారని మునుముందు నన్ను ఆశీర్వదిస్తారని. నా యొక్క కోరిక. ఈ కార్యక్రమంలో రోహిత్ గౌడ్. డైరెక్టర్ రవి. వీడీసీ చైర్మన్ అంజి. వడ్ల భాస్కర్. గణేష్. నరేష్. కాశిరాం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహల పై అవగాహనా సదస్సు




**కమ్మర్ పల్లి అక్టోబర్ 28 ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎర్గట్ల,కమ్మర్ పల్లి పంచాయతీ కార్యదర్శుల కు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లకు బాల్య వివాహం నిరోధక చట్టం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్యకుమార్ శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ లో భాగంగా 2006లో బాల్య వివాహ నిషేధ చట్టాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని ఈ చట్టం ప్రకారం బాలుడికి వయసు 21 సంవత్సరాలు బాలికకు వయసు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం జరిగితే అది ఈ చట్టం ప్రకారం నేరం అవుతుంది, బాల్య వివాహం చేసుకుంటే ఈ చట్టం కింద రెండు సంవత్సరముల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండు శిక్షలను విధించ వచ్చని, బెయిల్ లభించని నేరమని బాల్య వివాహం జరిపిన బాల్యవివాహాన్ని ప్రోత్సహించిన గాని ఇదే రకమైన శిక్షలు విధించబడతాయని తెలిపారు. 2006 బాల్య వివాహ నిరోధక చట్టం 16వ సెక్షన్ ప్రకారం ప్రభుత్వం బాల్యవివాహాల నిషేధ అధికారులను నియమించడం జరిగిందని బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎంపీడీఓలు రాజ శ్రీనివాస్, వెంకటేష్ మాట్లాడుతూ బాల్య వివాహం వల్ల సామాజికంగా ఆర్థికంగా శారీరకంగా మానసికంగా ఎదుగుదల తగ్గిపోయి అన్ని రకాల అభివృద్ధికి నోచుకోరని బాల్యవివాల వల్ల తల్లి బిడ్డలు ఇద్దరికీ ప్రమాదకరమని చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల మాతా శిశు మరణాలు పెరుగుతాయని తెలిపారు పౌషికాహార లోపం రక్తహీనత వంటి అనారోగ్య కారణాలు పిల్లలలో తలెత్తుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ జ్ఞానేశ్వరి, సూపర్వైజర్ గంగ హంస, సరస్వతి చైల్డ్ హెల్ప్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి




**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 28(ప్రజాజ్యోతి)** బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని బీర్కూర్ మండలం కిష్టాపూర్, చించోల్లి, బాన్సువాడ మండలం కొల్లూరు గ్రామాల్లో అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మంగళవారం పరిశీలించారు. రెండు రోజులుగా కురిసిన వర్షాల ప్రభావంతో తడిసిన ధాన్యం కొనుగోలు వ్యవహారాన్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా డీఎస్ఓతో ఫోన్‌లో మాట్లాడి లారీల కోసం ఎదురుచూడకుండా తూకం వేసిన ధాన్యం బస్తాలను వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు కూడా ధాన్యం బస్తాలు మిల్లుకు చేరగానే తక్షణమే దింపుకొని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని, తూకం వేసిన బస్తాలు, ధాన్యం రాశులపై పాలిథీన్ కవర్లు కప్పి రక్షించుకోవాలని రైతులకు సూచించారు.

# బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన సదస్సు




**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి అక్టోబర్ 28** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో గ్రామ, మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఈరోజు భీంగల్ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల కు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లకు బాల్య వివాహం నిరోధక చట్టం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్యకుమార్ శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ లో భాగంగా 2006లో బాల్య వివాహ నిషేధ చట్టాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని ఈ చట్టం ప్రకారం బాలుడికి వయసు 21 సంవత్సరాలు బాలికకు వయసు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం జరిగితే అది ఈ చట్టం ప్రకారం నేరం అవుతుంది మరియు బాల్య వివాహం చేసుకుంటే ఈ చట్టం కింద రెండు సంవత్సరముల జైలు శిక్ష లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండు శిక్షలను విధించవచ్చు ఇది బెయిల్ లభించని నేరం బాల్య వివాహం జరిపిన బాల్యవివాహాన్ని ప్రోత్సహించిన గాని ఇదే రకమైన శిక్షలు విధించబడతాయని తెలిపారు 2006 బాల్య వివాహ నిరోధక చట్టం 16వ సెక్షన్ ప్రకారం ప్రభుత్వం బాల్యవివాహాల నిషేధ అధికారులను నియమించడం జరిగిందని బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవడానికి అధికారాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు బాల్య వివాహ నిరోధక అధికారులుగా గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ మండల స్థాయిలో తహసిల్దార్ ,సూపర్వైజర్ (ఐ సి డి ఎస్), ప్రాజెక్ట్ స్థాయిలో సిడిపివోలు,డివిజన్ స్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారి,జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఉంటారని మరియు బాల్య వివాహం జరుగుచున్నచో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి స్థానిక ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహం వల్ల సామాజికంగా ఆర్థికంగా శారీరకంగా మానసికంగా ఎదుగుదల తగ్గిపోయి అన్ని రకాల అభివృద్ధికి నోచుకోరని బాల్యవివాల వల్ల తల్లి బిడ్డలు ఇద్దరికీ ప్రమాదకరమని చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల మాతా శిశు మరణాలు పెరుగుతాయని తెలిపారు పౌషికాహార లోపం రక్తహీనత వంటి అనారోగ్య కారణాలు పిల్లలలో తలెత్తుతాయని తెలిపారు బాల్యవివాహాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మల్లేష్ సూపర్వైజరు ఐసిడిఎస్ విజయ రాణి, శారద, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ సాయి,భీంగల్ మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో అయోడిన్ లోపం పై అవగాహన



**మోర్తాడ్ అక్టోబర్28(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండలంలోని ధర్మోర గ్రామంలోని జిల్లాపరిషత్ హైస్కూల్ లోని విద్యార్థిని విద్యార్థులకు కమ్మర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ నరసింహస్వామి అయోడిన్ లోపంపై మంగళవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అయోడిన్ యొక్క ప్రాధాన్యత అది శరీరవృద్ధిమేధస్సు అభివృద్ధిలో చేసే కీలక పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యలు లక్షణాలు నివారణ చర్యలు గురించి వివరించారు. అయోడైజ్డ్ ఉప్పు వినియోగం ద్వారా అయోడిన్ లోపాన్ని నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘునందనచారి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవాలకు టీకాలు వేయించాలి



**మోర్తాడ్ అక్టోబర్28(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండలంలోని ధర్మోర గ్రామంలోని మంగళవారం మండల పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజ్ ఆధ్వర్యంలోపశువైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. 72 పశువులకు ఆవులు మరియు గేదెలు ఉచిత గాలికుంటు టీకాలు వేశారు. తప్పనిసగా జీవాలకు టీకాలను వేయించాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది తెసిమ్ ల్సా ప్రభాకర్ ప్రభాస్ గ్రామస్తులు రాజేష్ నరేందర్ రవి గంగారం పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు టీకాలు

– వెటర్నరీ డాక్టర్ రామ్ చందర్



**రామారెడ్డి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** మండలంలో కొనసాగుతున్న ఉచిత గాలికుంటూ టీకాల కార్యక్రమం, ఇందులో భాగంగా 28 న రెడ్డిపేట పరిధిలో స్కూల్ తాండ గ్రామంలో 560 ఆవులకు టీకాలు వేయడం జరిగింది. ఈ అవకాశాన్ని ప్రతి పాడి రైతులు తమ గ్రామానికి పశువైద్య సిబ్బంది. వచ్చినప్పుడు వినియోగించు కొని పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.ఇట్టి కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డా. రాంచందర్, వి ఎల్ ఓ ఎం.శ్రీనివాస్ రావు, జె వివో నారాయణ సిబ్బంది. మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి



**ఎల్లారెడ్డి,అక్టోబర్ -28 (ప్రజా జ్యోతి )** పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి పశువైద్య సిబ్బంది అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధిని నివారణ టీకాలను మండల పశువైద్య సిబ్బంది మహబూబ్, శ్రీనివాస్ ప్రారంభించారు. 7వ విడత జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం సందర్భంగా 4 నెలల పైబడిన పశువులన్నీటికీ ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి వైరస్ వలన పశువులకు సోకుతుంది. ఈ వ్యాధి పశువులకు సోకడం వల్ల పశువులలో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తి సామర్థ్యం తగ్గుతుందన్నారు. ఈవ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుందని, అందువల్ల నాలుగు నెలల వయసు దాటిన దూడలకు, పశువులకు ఏడాదికి రెండు సార్లు వ్యాధి నిరోధక టీకాలు కచ్చితంగ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రోడ్లు బురదమయంగా మారడంతో స్పందించిన మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్




**బాన్స్వాడ ఆర్ సి అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామీణ రహదారులు బురదమయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ సమాజ సేవా దృక్పథంతో ముందుకొచ్చారు. ఆయన స్వగ్రామం మల్లాపూర్ చెరువు కట్ట నుండి బైరాపూర్చెరువు కట్ట వరకు, బైరాపూర్ చెరువు కట్ట నుండి బస్వాపూర్ చెరువు కట్ట వరకు, అలాగే మల్లాపూర్ నుండి తిమ్మాపూర్ వరకు రహదారులపై రెండు ట్రాక్టర్లు, జెసిబి సహాయంతో ముళ్ళ పొదలను తొలగించి, మొరం వేయించి పనులు స్వయంగా తన ఖర్చుతో నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ, "నా మండలంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందిస్తా. పదవులు వస్తుంటాయి, పోతుంటాయి, కానీ ప్రజల మనసుల్లో నిలిచిపోయే సేవే చిరస్మరణీయం" అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఆయన సేవా దృక్పథాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలి

- ముందు డెవలప్మెంట్, 6 గ్యారెంటీలపై ఆలోచించండి
- 70 మంది కాదు ఇద్దరు చేరినట్లు నిరూపించండి
- ఎప్పుడైనా సరే నిరూపిస్తే మేము సిద్ధం – బిజెపి నాయకులు




**సదాశివనగర్ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఇటీవల సదాశివనగర్ బీజేపీ నుండి 70 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరినట్లు అసత్య ఆరోపణలు చేస్తూ పత్రికలకు తప్పుడు సమాచారం ఇవ్వడంపై బిజెపి నాయకులు కౌంటర్ ఇచ్చారు. 70 మంది కాదు ఇద్దరు చేరినట్లు నిరూపిస్తే మేం దేనికైనా సిద్ధమే అని సవాల్ విసిరారు. భారతీయ జనతా పార్టీ సదాశివ నగర్ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆరుగురు బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, వివిధ నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి మాట్లాడుతూ.. మా బూత్ అధ్యక్షులతో మా కార్యకర్తలతో మా పార్టీ నుండి ఎలాంటి కార్యకర్తగాని భూత్ అధ్యక్షులు గాని మీ కాంగ్రెస్ లో చేరలేదు. మీ కాంగ్రెస్ నాయకుల తో సమావేశం చేసి అబద్ధపు మాటలు ప్రజానీకానికి చెప్పడం మంచిది కాదు. వేరే పార్టీ వాళ్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఉండి అభివృద్ధి చేయండి. ఒక ఎమ్మెల్యేగా మిమ్మల్ని గౌరవిస్తూ విన్నవించడం ఏమనగా మీరు ఎల్లారెడ్డి నియోజకవర్గం లో డెవలప్మెంట్ గురించి ఆలోచించండి. 6 గ్యారంటీలు ఇవ్వడం ఆలోచించండి అసత్యపు మాటలు మానుకోవాలని ప్రజలు అందరూ గుర్తిస్తున్నారు. ఎవరు ఎటువంటి వారు అనేది దానిని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. మా పార్టీలో దేశ, ధర్మ రక్షణకు సంసిద్ధమైన కార్యకర్తలే ఉంటారు. ఒకరికోసం కొమ్ముఖాసే వారు మా బీజేపీ కార్యకర్త కాలేదు కాజాలడు. మా పార్టీలో కార్యకర్తలే నాయకులు బీజేపీ అంటేనే కార్యకర్తల పార్టీ ఈ పార్టీలో ఎంతో మంది ఆశ, అవకాశ వాదులు అస్తుంటారు పోతుంటారు. వచ్చే వారికి స్వాగతం పోయేవాడికి వీడ్కోలు కానీ నిఖార్సైన దేశ ధర్మ రక్షకుడు పొడు, రాడు వాడే బీజేపీ కార్యకర్త అని గుర్తుంచుకోండి. అనవసరంగా మా జోలికి రాకండి. లేని పక్షంలో మేము కూడా మీ అభివృద్ధి ఏమిటో ప్రజల్లోకి వెళ్ళి నిలదీస్తాం ప్రజల తరఫున కొట్లాడుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల నాయకులు, సదాశివనగర్ భూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి కుటుంబ సురక్ష పథకం చెక్కు అందజేత

– గంప శ్రీనివాస్ చేతులమీదుగా చెక్కు ప్రదానం



**సిద్ధిపేట రూరల్ , అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి):** సమాజ అభ్యున్నతికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థ పలు పథకాల ద్వారా సేవలందిస్తున్నదని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ తెలిపారు.సిద్ధిపేటకు చెందిన ఉప్పల బాగ్యలక్ష్మి ఇటీవల మరణించగా, వారి భర్త ఉప్పల బాలయ్యకి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వాసవి కుటుంబ సురక్ష పథకం కింద లభించిన ₹60,750 చెక్కును వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్, మానేపల్లి రామరావులు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన గంప శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సరస్వతి పథకం కింద పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, ఉపాధి పథకం ద్వారా నిరుపేదలకు వడ్డీ లేని రుణాలు, చిరు వ్యాపారాలకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని చెప్పారు. సంస్థ ఆధ్వర్యంలో స్వర్ణగిరిలో 400 మంది జంటలకు సామూహిక షష్టిపూర్తి కార్యక్రమం, కళాకారులకు సన్మానాలు, చిత్రలేఖన%–%పాటల పోటీలు, ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టుల సన్మాన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని వివరించారు.త్వరలో తెలంగాణలో కూడా ఆర్యవైశ్య జర్నలిస్టులకు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు శ్రీనివాస్ వెల్లడించారు.

# యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్లాపురం మధు

**సిద్ధిపేట అర్బన్ , అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి):** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిజామాబాద్ పట్టణంలో ఈ నెల 25, 26, 27 తేదీల్లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా మాజీ కార్యదర్శి చంద్లాపురం మధు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, సిద్దిపేట జిల్లా కార్యదర్శి గుడికందుల రవి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడు నాచారం శేఖర్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యారు.యుఎస్ఎఫ్ఐ కార్యకలాపాల్లో చంద్లాపురం మధు చూపిన చురుకుదనం, విద్యార్థి ఉద్యమాలలో ఆయన చేసిన కృషిని గుర్తించి రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించినట్లు నాయకత్వం వెల్లడించింది.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఈ బాధ్యత అప్పగించిన యుఎస్ఎఫ్ఐ కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు మరింత బలమైన ఉద్యమాలను చేపడతానన్నారు . సంఘ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.



# రైతుసమస్యల పరిష్కారమే లక్ష్యం

– తుంగచెరువుకు త్వరలో బ్రిడ్జ్ నిర్మాణం

– సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



**సిద్ధిపేట రూరల్, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. నారాయణరావుపేట మండలం, జక్కాపూర్ గ్రామంలోని ప్రధాన చెరువు తుంగచె రువుకు బ్రిడ్జ్ లేక రైతులు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ కి దృష్టికి తీసుకపోగా వచ్చే వర్షాకాలానికి ముందే బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటానని అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జక్కాపూర్ నాయకులు మాట్లాడుతూ జక్కాపూర్ గ్రామానికి ఎక్కువ నిధులు కేటాయించి అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టిన హరికృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు. తుంగచెరువుకు బ్రిడ్జ్ లేక రైతులు పంట పొలాలకు వెళ్లలేక పశువులను అమ్ముకున్న పరిస్థితి వచ్చిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ సమస్యను ఎవ్వరూ పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా ఈ పనిని పూర్తి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల అశోక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లె పర్శరాములు, నిరుగొండ దేవయ్య, మైనారిటీ గ్రామ అధ్యక్షుడు ఎం.డి. ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరి సమస్యలు పరిష్కరించండి

– పోలీసు అధికారులకు వినతిపత్రం అందజేత



**మిరుదొడ్డి,అక్టోబర్ 28,( ప్రజాజ్యోతి ):** అందె గ్రామంలో ఉన్న సమస్యలను మిరుదొడ్డి స్థానిక ఎస్సై కి పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గ్రామాలలో ఉన్న సమస్యలను తమకు తెలియజేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ప్రెస్ మీట్ ద్వారా తెలుసుకొని అందే గ్రామస్తులు మిడిదొడ్డి పోలీస్ స్టేషన్ కి వెళ్లి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అందె గ్రామస్తులు మాట్లాడుతూ అందె గ్రామానికి మూడు వైపులా రోడ్లు ఉంటే మూడు వైపులా రోడ్లు గుంతల మయంగా ఉండడముతో కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ఈ మారుమూల గ్రామానికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అనేక రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ కళాశాలకు వెళ్లేందుకు విద్యార్థిని విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామంలోని పాఠశాలలో దేవాలయాల వద్ద మద్యాన్ని సేవించి అపరిశుభ్రత ఆపవిత్రం చేస్తున్నారని ,అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు సరైన సమయంలో యూరియా అందక వానకాలం సంటలు సరైనా దిగుబడి రాక నష్టం వాటిల్లింది. కనిసం యాసంగి పంటలకు అయినా సరైన సమయనికి యూరియా ఇతర వ్యవసాయ పనిముట్లు అందించి, రైతులకు న్యాయం చేసే విధంగా వాటికి సంబంధించిన అధికారులకు మీ ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఏసీ కన్వీనర్ వారాల రాజకుమార్ , జేఏసీ సభ్యులు ప్రవీణ్, సత్యం లింగం, కుమార్, యాదగిరి, ప్రవీణ్, శంకర్, అఖిల్, పరశురాములు, పోచయ్య, తరుణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో రక్తదాన శిబిరం




**సిద్దిపేట, అక్టోబర్ 28,(ప్రజాజ్యోతి) :** పోలీసులు శాంతి భద్రతల పరిరక్షకులే కాక, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారనీ పోలీస్అడిషనల్ డీసీపీ శ్రీ సి.హెచ్. కుషాల్కర్ కమిషనర్ అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, మంగళవారం కమిషనర్ ఆదేశాల మేరకు మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ఒక పవిత్రమైన కర్తవ్యమూ, ప్రాణాలను కాపాడే మహత్తరమైన సేవ అని పేర్కొన్నరు. రక్తదానం పై ఉన్న అపోహలను నమ్మకూడదన్నారు. ప్రతి వ్యక్తి ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామి కావాలనీ పిలుపునిచ్చారు. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ప్రమాదంలో ఉన్నవారికి, తలసేమియా రోగులకు జీవం ఇస్తుందన్నారు. రక్తదానం ఒక సామాజిక బాధ్యతగా భావించి, అందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది, పట్టణ యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల్య ఆహారం అవసరం

– జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్దిపేట, అక్టోబర్ 28,(ప్రజాజ్యోతి) :** సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల్య ఆహారం అవసరమని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. మహిళ , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోషక మాసం ముగింపు కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి , విద్యార్థినులు తయారు చేసిన బాలామృత వంటక స్టాళ్లను సందర్శించి ఆహార పదార్థాలను రుచి చూశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంచభూతాలు మన శరీరంలో ఉన్నాయనీ ,అవి సరిగా పనిచేయాలంటే సమతుల్యమైన పౌష్టికాహారం అత్యవసరమన్నారు. వయసును బట్టి ఆహారం తీసుకోవాలని సూచించారు. తల్లి గర్భంలోనే బిడ్డ ఆరోగ్యం ఆహారంపై ఆధారపడి ఉంటుందన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలు రోజూ యోగా, వ్యాయామం, నడకతోపాటు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆరోగ్యవంతమైన మహిళలకే ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారని పేర్కొన్నారు. ఇంట్లో వండిన ఆహారాన్నే పిల్లలకు అందించాలనీ,బయట ఆహారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని తల్లులకు సూచించారు.పోషక మాసం ద్వారా పౌష్టికాహార విలువను తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు, యువతిలో అవగాహన పెంచడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఐకెపి కిషోర బాలికా స్వయం సహాయక సంఘాల్లో 14 నుండి 19 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలు చేరి ఆరోగ్య అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలసదనం బాలలు చైల్డ్ మ్యారేజ్‌పై స్కిట్ ప్రదర్శించి చప్పట్లతో ప్రశంసలు అందుకున్నారు. ఊబకాయం పై డ్రాయింగ్ పోటీ విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఉత్తమ అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, సిబ్బందికి సర్టిఫికేట్లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి దేవకదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ ధనరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ సునీత, సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు సేవ చేయడంలో ముందుండాలి

ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**కొండపాక అక్టోబర్ 28: (ప్రజా జ్యోతి)** కొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్యసేవలను ఆమె స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఆరోగ్య కేంద్రంలో అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్లను పరిశీలించి, ఆ రోజు 50 మందికి పైగా రోగులు వైద్యం పొందినట్లు గుర్తించి మెడికల్ ఆఫీసర్, సిబ్బందిని ప్రశంసించారు.కలెక్టర్ మాట్లాడుతూ పిహెచ్‌సీ వద్ద ఉన్న అన్ని పరికరాలు, మందులు అందుబాటులో ఉంచి రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలి” అని ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ పిహెచ్‌సీలో కొన్ని మైనర్ రిపేర్లు అవసరమని తెలపగా, వాటిని వెంటనే వెరిఫై చేసి ఇంజనీరింగ్శాఖఅధికారులతో అంచనా సిద్ధం చేయాలని కలెక్టర్ డీఎంఅండ్‌డీహెచ్‌ఓకు ఫోన్ ద్వారా సూచించారు.తర్వాత ఆమె ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలోని ఆయుష్ సెంటర్ను కూడా సందర్శించి అక్కడి సేవలపై వివరాలు తెలుసుకున్నారు..ప్రజలకు సమీపంలో ఉన్న వైద్యసేవలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# బస్తి బాటలో విద్యుత్ శాఖ అధికారులు



**రాయికోడ్ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలో మంగళవారం నాడు విద్యుత్ శాఖ అధికారులు బస్తిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏడిఈ రజినీకాంత్ గారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు కాలనీలో ఇంటింటికి తిరిగి విద్యుత్ సరఫరా నాణ్యత పై అడిగి తెలుసుకున్నారు. కొన్నిచోట్లలో వోల్టేజి సమస్యతో పాటు డ్యామేజ్ స్తంభాలు వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని ఏడిఈ రజినీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ మోహన్,లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జగన్ రెడ్డి,జూనియర్ లైన్మెన్ మక్సూద్,ప్రకాష్ గ్రామస్తులు రాజు గౌడ్,ఇట్టి వీరన్న, నారాయణ పంతులు,జుట్టు రాచయ్య స్వామి,గంత శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఛట్ పూజలు

– ఉపవాస దీక్షల ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి ఎస్పీ దంపతులు







**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో సూర్య భగవానుడిని ఆరాధిస్తూ నిర్వహించుకునే ఛట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు కార్యక్రమంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై సూర్య అస్తమయం నుండి ఉపవాస దీక్షలతో ప్రారంభమైన ఛట్ పూజ కార్యక్రమాలు మంగళవారం ఉదయం సూర్యోదయంతో సూర్య భగవానుడుని ఆరాధిస్తూ ఘనంగా ముగిసాయి. మంగళవారం తెల్లవారుజామున జరిగిన ముగింపు కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. ఉత్తర భారతీయుల ప్రజలందరికీ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని అందిస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి, భారీ సంఖ్యలో ఉత్తర భారతీయులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్తాయి గోవిజ్ఞాన పరీక్షల్లో

## రెండవ బహుమతి అందుకున్న ఎనగుంద సాయి నిఖిత్ రెడ్డి




**సిర్గాపూర్ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండలం మారుమూల ప్రాంతమైన పొట్టి పల్లి గ్రామానికి చెందిన ఏనుగుంద శ్రీనివాస్ రెడ్డి వినూత గారి కుమారుడు సాయి నికిత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన గోవిజ్ఞాన పరీక్షలో భాగంగా మండల జిల్లా రాష్ట్రస్థాయి విజ్ఞాన పరీక్షల్లో పాల్గొని 4 12000 వెల మంది విద్యార్థులలో రాష్ట్ర స్థాయి నందు రెండవ స్థాయి సాధించాడు అందుకు గాను భాగ్యనగర్ లోని గోల్కొండ బాగ్ కేశవ మెమోరియల్ కాలేజీ వారి ఆధ్వర్యంలో రాష్టియ స్వయం సేవక్ సంగ్ విభాగ్ వారు గెలుపొందిన సాయి నికిత్ రెడ్డికి కేంద్ర మంత్రివర్యులు గౌరవనీయులు కిషన్ రెడ్డి డి సంజయ్ చేతుల మీదుగా 50వేల రూపాయల నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం అందజేశారు ఈ సందర్భంగా చిన్న వయసులోనే అవార్డు అందుకున్నందుకు కుటుంబ సభ్యులు స్నేహితులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



# రానున్న మూడు రోజులు తుఫాను ప్రభావం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి

– జిల్లాలో 8,442 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్28** కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డిఓ మహిపాల్ రెడ్డి డి.ఎస్.ఓ, నిత్యానంద్ డి ఎం సి ఎస్.జగదీష్ తాసిల్దార్ ఎంపీడీవో మండల వ్యవసాయ శాఖ అధికారులు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పకడ్బందీ టీము వర్కుతో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు. కోతలు వాయిదా వేయడం వల్ల ధాన్యం పాడవకుండా ఉ ంటుందని, కోతలు కోయకుండా ఉంటే పంట త్వరగా ఆరడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయాలని ఆదేశించారు. ధాన్యం రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆరుబయట ఉన్న ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. . అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్స్ టా రైతులకు అందుబాటులో ఉంచాలని అన్ని సౌకర్యాలు కల్పించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. రాబోయే మూడు రోజుల్లో తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉందని రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 8,442 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మరింత వేగవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎంపీడీవో శ్రీనివాస్ ఏవో స్వప్న జాదవ్ ఆర్ ఐ శ్రీహరి సీఈవో దుర్గా గౌడ్ నిర్వాహకులు వెంకటరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలకు దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మైనారిటీలకు 4 వేల కోట్ల బడ్జెట్ అని మోసం చేసిన కాంగ్రెస్
- కెటిఆర్ తో మైనారిటీ సెల్ సమావేశంలో కలిసిన బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు




**పరిగి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న మంత్రివర్గంలో ముస్లింలకు చోటేది అని పరిగి మైనార్టీ నాయకులు ప్రశ్నించారు. మీర్ మహేమూద్ అలీ, మాజీ కౌన్సిలర్ తాహేర్ అలీ తోపాటు పరిగి ముఖ్య మైనారిటీ నాయకులు సోమవారం శంషాబాద్‌లో జరిగిన బిఆర్ఎస్ మైనారిటీ నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆద్వర్యంలో మైనారిటీ సెల్ నాయకులతో నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ హోం మంత్రి మెహమూద్ అలి, బిఆర్ఎస్ రాష్ట్ర మైనారిటీ నాయకులు ఆజం అలి, ఎమ్మెల్సి అలీ మస్కతి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మాట్లాడుతూ ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకత పెరిగిందని, నిధులు లేక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలో తిరగలేక పోతున్నారని కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గంలో మైనారిటీలకు అవకాశం ఇవ్వకుండా ద్రోహం చేసిందని, జూబ్లీ హీల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పటానికి మైనారిటీలు సిద్దంగా వున్నారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలిసేలా కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల బాకీ కార్డుతో జూబ్లీ హీల్స్ ఎన్నికల తోపాటు రాబోయే జడ్పీటీసీ, ఎంపిటీసి సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీసే విధంగా చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు, ఇస్మాయిల్ షాలీమార్, దోమ ఖాజపాషా, హాఫిజ్ అహ్మద్, షఫీ, షేర్ ఖాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన చేసిన స్థలంలోనే విద్యా,వైద్య కళాశాలలు నిర్మించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మరియు కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి గార్లకు వినతి పత్రం ఇచ్చిన కెడిపి జేఏసి




**కోడంగల్ అక్టోబర్ 28 ప్రజాజ్యోతి :** అప్పాయి పల్లిలో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాల, పాత కోడంగల్ లో ఏర్పాటు చేయనున్న సమీకృత గురుకులాలు శంకుస్థాపన చేసిన స్థలంలోనే ఏర్పాటు చేసి కోడంగల్ మండల కేంద్రంలో ఎడ్యుకేషనల్ హబ్ గా ఏర్పాటు చేయాలని కెడిపి జేఏసీ నాయకులు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మరియు కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి గార్లకు మెమోరండం అందించారు,ఈ సందర్భంగా కే %జి%డీపీ జేఏసీ కో కన్వీనర్స్ గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్,రమేష్ బాబు, భీమ్ రాజ్, సూర్య నాయక్ మాట్లాడుతూ మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలు ఇతర ప్రాంతాలకు తరలించడం అంతర్యం ఏమిటని ప్రశ్నించడం జరిగింది.కోడంగల్ లోని ఏర్పాటు చేసే విధంగా చూడాలని, కోడంగల్ ప్రాంతానికి విద్య, వైద్యం లేక కొడంగల్ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాల ఏర్పాటుతో అభివృద్ధి చెందుతుందని భావిస్తే ఇతర ప్రాంతాలకు తరలించడంతో కొడంగల్ ప్రాంతం వెనుకబాటుకు గురవుతుందని వివరించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను తరలించకుండా అప్పాయిపల్లి, పాత కొడంగల్ లోనే ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరారు,జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇంతకు మంచి కళాశాలలు వస్తాయని చెప్పడంతో కేడీపీ జేఏసీ నాయకులు,19 సర్వే నెంబర్ రైతులు మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని భూమి తీసుకున్నారో అక్కడే మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి అన్నారు, కొడంగల్, తాండూరు నియోజకవర్గాలకు మధ్యన ఉండడంతో రెండు నియోజకవర్గ ప్రజలకు అనుకూలంగా ఉంటుందని భూములు తీసుకొని ఈ విధంగా మోసం చేయడం సరైన పద్ధతి కాదని వాదించడం జరిగింది. కొడంగల్ ను మరో కుప్పం గా మారుస్తానని చెప్పి చెత్త కుప్పగా మారుస్తున్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కల్పించుకొని విద్య,వైద్య కళాశాలలు మాత్రమే నిర్మించాలని ఇతర ఎటువంటివి మాకు అవసరం లేవని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుస చంద్రయ్య, రమేష్ బాబు, డాక్టర్ నవాజ్,పవన్ లహోటి,పముద్దీన్, పకీరప్ప,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి నిజాయితీగా విధులు నిర్వహించాలి

- ఘనంగా విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహణ - జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్




**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** ప్రతి ఉద్యోగి బాధ్యతయుతంగా నిజాయితీగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2025 లో భాగంగా డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శిఖగోయల్ ఆదేశానుసారం హైదరాబాద్ రూరల్ యూనిట్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతి ఉద్యోగి నిజాయితిగా ఉండాలని, ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో, అవినీతి రహితంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్సు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. “విజిలెన్సు- అందరి బాధ్యత” అనేది ఉద్యోగులు గుర్తించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరినప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పని చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి శాఖ ఉద్యోగి తన పరిధిలో చేయాల్సిన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా, ఎటువంటి ప్రతి ఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు. జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచించారు. ప్రతి సంవత్సరం విజిలెన్స్ వారోత్సవాలు జరపాలని, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ యొక్క ఉద్దేశాలను ప్రతి మండలంలో ప్రతి గ్రామంలోని పౌరులకు చేరే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. ”ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తో విధి నిర్వహణలో నిజాయితీ తో కూడిన సేవలను అందించడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతయుతంగా వ్యవహరించడం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపాడుతూ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టు బడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.” ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, (లోకల్ బాడీస్) అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్ డి ఓ మంగీ లాల్ , విజిలెన్స్ అధికారులు రఘు రామ్ , శ్రీనివాస్ రావు ,వెంకట్ రెడ్డి , కలెక్టరేట్ ఏ ఓ పరీన బేగం, వివిధ శాఖల జిల్లా అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యాట్ లెవెల్ ఎగ్జామ్స్‌లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందించిన ఏజిఎం సతీష్



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** శ్రీ చైతన్య పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారిని భావి భారత పౌరులుగా ఎదిగేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం. గణిత శాస్త్రము, భౌతిక శాస్త్రము, రసాయనిక శాస్త్రాలలో విద్యార్థుల ప్రతిభను అంచనా వేయుటకు నిర్వహించిన క్యాట్ లెవెల్ ఎగ్జామ్ లో హయత్ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా బ్రాంచ్ విద్యార్థులు పాల్గొని అత్యధిక బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆధునిక సాంకేతిక యుగంలో సైన్స్ యొక్క పాత్ర లేకుండా ఏ దేశము మనుగడ కొనసాగించ లేదన్నారు. ఎవరైతే శాస్త్రీయ రంగాన్ని అభివృద్ధి పరచుకుంటారో ఆ సమాజంలోని వారు అభివృద్ధి పదంలో పయనిస్తారన్నారు. క్యాట్ లెవెల్ ఎగ్జామ్స్ లో 399 మంది విద్యార్థులు పాల్గొనగా ఒకే ఒక్క హయత్ నగర్ కల్స బ్రాంచ్ శ్రీ చైతన్య విద్యార్థులు 151 బహుమతులు గెలుపొందడం మనమందరం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఆయన విజేతలను అభినందించారు. మొత్తం బహుమతులలో మ్యాట్ లో 56, ప్యాట్ లో 37, చాట్ లో 58 బహుమతులు సాధించడం జరిగిందని ఏజీఎం సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవి, జితేందర్, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి జె.కిరణ్మయి, డీన్ ఉమాకాంత్, ఇన్చార్జి రాజశేఖర్,అరుణ,సంతోషి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ సోదరులారా... ఛలో పరిగి ధర్నా చౌక్

- పరిగి బీసీ సంఘాల ఐక్యవేదిక



**పరిగి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** తెలంగాణాలో బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, ఉపాధి, చట్టసభల్లో తోపాటు నామినేటెడ్ పదవుల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అలాగే హక్కుల సాధనకై పరిగి బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 1 నవంబర్ 2025, శనివారం, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ధర్నా చౌక్, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చౌరస్తా, పరిగి వేదికగా “రిలే నిరాహార దీక్ష” చేపడుతున్నట్లు బీసీ సంఘాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర నాయకులు ముకుంద నాగేశ్వర్ తెలియజేశారు. రాజ్యాధికారానికి రాని జాతులు అంతరించిపోతాయి” అని “పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప” అని తెలుపుతూ బీసీల చైతన్య కార్యక్రమాలు నిర్వహించుకుందాం విజయవంతం చేద్దాం- రాజ్యాంగబద్ధ హక్కులను సాధించుకుందాం అని ముకుంద నాగేశ్వర్ పిలుపునిచ్చారు.

## యువతకు రాజకీయ రంగంలో అవకాశం కల్పించాలి

- జక్కులపల్లి కృష్ణయ్య రిటైర్డ్ ఆర్మీ



**కుల్కచర్ల,ప్రజా జ్యోతి అక్టోబర్ 28 :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపాహాడ్ యువ నాయకులు జక్కులపల్లి కృష్ణయ్య రిటైర్డ్ ఆర్మీ రాజకీయరంగంలో అడుగులు వేయడానికి గ్రామం తరపున ముందుకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పుట్టపహాడ్ గ్రామా ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే పుట్టిన గడ్డకు మేలు చేసి, గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరినారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని నేటి యువత సద్వినియోగపరుచుకొని రాజకీయ రంగంలోకి రావాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో జరుగుతున్న అవినీతి రాజకీయాలకు అంతం పలకలి అంటే ప్రతి ఒక్క పార్టీ యువతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.గ్రామ ప్రజలు ఒకసారి నాకు అవకాశం ఇస్తే ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తానని అన్నారు.భారతదేశాన్ని సరిహద్దుల్లో కాపాడడానికి 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల యువకులు సైనిక దళంలో పాల్గొని దేశానికి రక్షణ కల్పిస్తున్నారు. అలాంటప్పుడు నేటి యువతకు రాజకీయ రంగంలో ఒక అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కాబట్టి ప్రతి రాజకీయ పార్టీలు నేటి యువతకు అవకాశం ఇవ్వాలి.నేను పుట్టిన గడ్డకు గ్రామ ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని గ్రామ ప్రజలు నన్ను ఒక్కసారి ఆశీర్వదించి ఒక అవకాశం ఇస్తే వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

## మోమిన్ పేట్ మండలంలో యూత్ కాంగ్రెస్ మండల కమిటీ నిర్మాణం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షులు శంకర్ యాదవ్



**మోమిన్ పేట్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుభాష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ పదవులను అధికారికంగా ప్రకటించిన శంకర్ యాదవ్ ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్ మాట్లాడుతూ యువత సామాజిక సేవా భావంతో ముందుకు రావాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అధ్యక్షుడు శంకర్ యాదవ్ మాట్లాడుతూ కొత్త కమిటీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తుందని, ప్రతి గ్రామంలో యువతను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కమిటీ నిర్మాణం: అధ్యక్షులుగా చిట్టెంపల్లి సుభాష్, ఉపాధ్యక్షులుగా విష్ణువర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాల అబ్రహం, ప్రధాన కార్యదర్శి ఎం డి సుజావుద్దీన్ (సిజ్జు), కోశాధికారి దప్పు అరుణ్ కుమార్ మీడియా ఇన్చార్జి జి శ్రీనివాస్ రెడ్డి తో పాటు 20 మంది సభ్యులతో కమిటీ నిర్మాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీజేపీ నాయకులు

- రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే - రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్




**తాండూరు అక్టోబర్ 28 ప్రజాజ్యోతి :** ఈనెల 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం రోజు తాండూరు ప్రాంతానికి చెందిన బిజెపి నాయకులు వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు, మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్,మాధవరెడ్డి, జిల్లా నాయకులు పాండుగౌడ్, కృష్ణ ముదిరాజ్, విజయ భాస్కర్ రెడ్డి,భద్రేశ్వర్, బొప్పి శ్రీహరిలతో కలిసి యూసుఫ్ గూడ,రహ్మత్ నగర్ లో ఇంట్టింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వచ్చే నెల 11న జరుగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి ని ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్రంలో రానున్ననది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హరీష్ రావుకు ప్రగాఢ సంతాపం తెలిపిన పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ అనారోగ్యంతో మరణించడంతో, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హరీష్ రావుకి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## విరహత్ అలీ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- జర్నలిస్టు సమాజానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్
- విరాహత్ అలీ మాటలు జర్నలిస్టులను బాధపెట్టాయి
- టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు




**రాజేంద్రనగర్, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల నేపథ్యంలో టీఎస్ యుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ జర్నలిస్టులను ఉద్దేశించి విష సర్పాలు, కుక్రలు, బుడ్డ సంఘాలు, బుడార్ ఖాన్లు, కాళ్లలోకి దూరడం వంటి అభ్యంతరకర వ్యాఖ్యలు దురదృష్టకరం. గతంలో కూడా సంఘాలను, జర్నలిస్టులను కించపరిచేలా విరహత్ అలీ ప్రకటనలు చేశారు. విరహత్ అలీ వ్యాఖ్యలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రంగా రెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఆయన వైఖరిని జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు సోషల్ మీడియాలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. అయినా ఇప్పటివరకు విరహత్ ఆ సంఘం పెద్దలు స్పందించకపోవడం బాధాకరం అని ప్రకటనలో పేర్కొన్నారు. విరహత్ అలీ తన వ్యాఖ్యలపై జర్నలిస్టులకు భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు.

## దిల్ కుష్ నగర్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పూర్తి చేయిస్తా

- బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలనగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ లో పెండింగ్లో ఉన్న పనులపై స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ని తన కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులు కలిసి వివరిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిల్కుష్ నగర్ అధ్యక్షుడు ముజీబ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాదర్ హుస్సేన్, సభ్యులు ముక్తార్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# కురిక్యాలలో ఉద్రిక్తత

- పాఠశాల ఆవరణలోకి ప్రవేశించేందుకు బీజేపీ నాయకుల యత్నం
- అడ్డుకున్న పోలీసులు
- రోడ్డుపై బిఆర్ఎస్ నాయకుల ధర్నా
- కురిక్యాల జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలుపై సస్పెన్షన్ వేటు

కరీంనగర్ బ్యూరో,అక్టోబర్ 28( ప్రజాజ్యోతి)

గంగాధర కురిక్యాల పాఠశాలలో జరిగిన లైంగిక వేధింపుల ఘటనపై ప్రభుత్వ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి.మంగళవారం గంగాధర శాఖ బీజేపీ నాయకులు పాఠశాల ఆవరణలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు పాఠశాల గేట్ ముందు బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గంగాధర ఎక్స్ రోడ్ వద్ద స్థానిక నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. బాధిత బాలికలకు న్యాయం జరగాలని, పాఠశాలప్రధానోపాధ్యాయురాలిని, సంబంధిత ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే, ఈ ఘటనకు కారణమైన నిందితుడు యాకూబ్‌పై కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.ఆఫీస్ సబార్డినేట్ ఎండి. యాకుబ్ పాషా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో సంఘటనను ఉన్నతాధికారులకు నివేదించడం, వాస్తవాలు దాచడం, నిర్లక్ష్యం కారణంగా జడ్పీహెచ్ఎస్ కురిక్యాల గ్రేడ్–2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధులనుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు.

కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముగ్గురు సభ్యుల అధికారుల బృందాన్ని విచారణకు ఆదేశించారు.

విచారించిన బృందం తమ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించింది. ప్రధానోపాధ్యాయురాలు కమల జరిగిన సంఘటనను దాచిపెట్టాల్సిందిగా పాఠశాల సిబ్బందిని బెదిరించారని, విద్యార్థుల భద్రతను ఆమె విస్మరించారని, జరిగిన సంఘటనను ఉన్నతాధికారులకు తెలియజేయకుండా వాస్తవాలు దాచారని విచారణ కమిటీ తమ నివేదికలో వెల్లడించింది.దీంతో కురిక్యాల జిల్లా




ప రిష త్ఉ న్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అమలులో ఉన్నంతకాలం ప్రధానోపాధ్యాయురాలు కమల ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళరాదని ఆదేశించారు. ఈ ఘటనలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా ఇదివరకే సస్పెన్షన్ చేశారు.

ఎం డి యాకుబ్ పాషాను రిమాండ్ తరలించిన పోలీసులు

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సీరియస్..

అభం శుభం తెలియని అమాయకులైన మైనర్ బాలికలపై వేధింపులకు పాల్పడుతున్న క్రూరులు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని సోమవారం కరీంనగర్ జిల్లాలో జరిగిన సంఘటన పై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటన విడుదల చేశారు. వివరాల్లోకి వెళ్లితే గంగాధర మండలం కురిక్యాల గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహమ్మద్ యాకూబ్ పాషా అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా పాఠశాలలో చదువుతున్న మైనర్ విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేస్తున్నట్లు, పాఠశాల సెలబ్రేషన్ రోజున విద్యార్థినిలతో ఫోటోలు దిగగా వాటిని మార్ఫింగ్ చేశానని బెదిరించి పోస్ట్ చేశాడని ఫిర్యాదులు అందగా జిల్లా చైల్డ్ అండ్ మహిళ వెల్ఫేర్ అధికారి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మండల విద్యాధికారి మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి పాఠశాలను సందర్శించి బాధిత విద్యార్థినిల నుండి సమగ్ర వివరాలు సేకరించా



రని, ఫిర్యాదులో పేర్కొన్న అభియోగాలు నిజమేనని అధికారుల కమిటీలో తేలింది. సోమవారం సాయంత్రం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.కమల

గంగాధర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదు స్వీకరించిన సీఐ ప్రదీప్ ఆధ్వర్యంలో ఎస్సై వంశీకృష్ణ బి ఎన్ ఎస్. ఫోక్సొఐటీ చట్టాల్లో కఠినమైన శిక్షణలో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కేసు విచారణకై కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ స్వయంగా విచారణ చేపట్టి నిందితుడు విద్యార్థినిలపై లైంగిక దాడికి పాల్పడ్డట్లు రుజువైనట్లు నిందితుని వెంటనే పట్టుకోవాల్సిందిగా ఆదేశించినట్లు కమిషనర్ తెలిపారు. మంగళవారం ఉదయం కరీంనగర్ పరిసర ప్రాంతమైన రేకుర్తి చౌరస్తా వద్ద నిందితున్ని అదుపులోకి తీసుకొని వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరు పరచగా జ్యూడిషియల్ రిమాండ్ విధించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం ఒక ప్రకటనలో తెలిపారు.మైనర్ బాలికలపై అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగిక దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఏసిపి విజయ్ కుమార్ హెచ్చరించారు అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థినిలు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేసే మహిళలపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే నిర్భయంగా ఫిర్యాదు చేయాల్సిందిగా కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా వెల్లడించారు.

-- విద్యార్థినీల పట్ల ఇంత అమానుషమా

మాజీ ఎమ్మెల్యేసుంకె రవిశంకర్

గంగాధర మండలం కురిక్యాల జడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘటనలో బాధ్యులైన ప్రతి ఒక్కరిని తమ ఉద్యోగాల నుండి రిమూవ్ చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

మంగళవారం కురిక్యాల జడ్పీ ఉన్నత పాఠశాలను స్థానిక బిఆర్ఏస్ నాయకులతో కలసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలో ఏం జరుగుతుందోనని కనీసం ఒక్కనాడు కూడా సమీక్షలు చేయలేని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలన్నారు.మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు

కురిక్యాల ఘటనపై చొప్పదండి ఎమ్మెల్యే ఆగ్రహం

గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీలపై పాఠశాల అటెండర్ ఎండి. యాకూబ్ పాషా లైంగిక వేధింపుల ఘటనపై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన పాఠశాల ఉపాధ్యాయులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మేరకు ఎమ్మెల్యే హైదరాబాదులోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తో ఫోన్లో మాట్లాడారు.సంఘటనపై పూర్తి నివేదికలను తీసుకోవాలని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరినీ వెంటనే బదిలీ చేయాలని, బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఎమ్మెల్యే సత్యం ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి కురిక్యాల పాఠశాల లోని ఉపాధ్యాయులందరికీ మెమోలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారిని ఇతర పాఠశాలలకు బదిలీ చేసే ప్రక్రియను ప్రారంభించారు.

## విద్యార్థులచే మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

### మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రతిజ్ఞ వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల నిర్వహణ

జగిత్యాల టౌన్, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణం లో గల నవ్య బాలికల జూనియర్ కళాశాల లో డ్రగ్స్ నిర్మూలన కొరకు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అధికారి సామల రాజేశం మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల ప్రస్తుత యూత్ పక్కదారి పట్టే అవకాశాలు చాలా ఉన్నాయి అందువల్ల నేటి బాలలే రేపటి







పౌరులు అన్న ఉద్దేశంతో నేటి విద్యార్థినులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.డ్రగ్స్ వల్ల విద్యార్థులు,పౌరులు తమ వ్యక్తిగత అభివృద్ధిని కోల్పోవడం అలాగే డ్రగ్స్ అలవాటు పడిన వారు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు.నషా ముక్తు భారత్ అభియాన్ లో భాగంగా విద్యార్థినులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ సీ డి ఎస్ సూపర్వైజర్ కవితా రాణి,కళాశాల ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్, కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్ అంగన్వాడి టీచర్ పద్మ, అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## సిగ్మా హాస్పిటల్లో వ్యక్తి మృతి పై విచారణ ..

### జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ..

జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్28,ప్రజాజ్యోతి..

రాయికల్ పట్టణానికి చెందిన బైరి లక్ష్మణ్ అనే వ్యక్తి ఆగస్టు 23వ తేదీన జగిత్యాలలోని సిగ్మా హాస్పిటల్ లో హృదయ సంబంధ వ్యాధితో చికిత్స తీసుకుంటూ మృతి చెందిన విషయం విదితమే. దీనికి సంబంధించి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా ఉప వైద్య



ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసు ను ఎంక్వైరీ ఆఫీసర్ గా నియమించగా , మంగళ వారం స్థానిక మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ చేపట్టారు. ఈ విచారణ సందర్భంగా సిగ్మా హాస్పిటల్ కార్డియాలజీ నిపుణులు డాక్టర్ లవ కుమార్ విచారణకు హాజరు అయ్యారని తెలిపారు. వారిని విచారించి నివేదికను జిల్లా వైద్యాధికారికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యం, మృతుని బంధువులు ,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో 24వ సారి రక్త దానం చేసి ప్రాణదాతగా నిలిచిన బొడ్డు సందీప్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి



జగిత్యాల్ పట్టణంలోని ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గంగవ్వ కు చికిత్స నిమిత్తం బ్లడ్ అవసరమని డాక్టర్ చెప్పడంతో పేషంట్ కుటుంబ సభ్యులు డోనర్స్ కోసం వెతుకుతూ బొడ్డు సందీప్ ను సంప్రదించగా స్వయంగా బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి 24వ సారి రక్త దానం చేయడం జరిగింది.అత్యవసర సమయంలో బ్లడ్ అవసరమని ఫోన్ చెయ్యగానే వెంటనే స్పందించి బ్లడ్ దానం చేసిన బొడ్డు సందీప్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు, పేషంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## విద్యార్థులు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కొడిమ్యాల,అక్టోబర్ 28,(ప్రజాజ్యోతి):

విద్యార్థులు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ వేణు అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాధకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాధకద్రవ్యాలకు



విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు.యువత మాధకద్రవ్యాల నిర్మూలనలో ముందుండి దేశాభివృద్ధికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సెలర్ డా. తిరుపతి,భాస్కర్,1098 సూపర్వైజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి స్పందన అభినందనీయం

చొప్పదండి, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలంలోని పెద్దకుర్మపల్లి గ్రామంలో పంచాయతీ రోడ్డుపై గుంతలు ఏర్పడటం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని కార్యదర్శి సల్మాన్ కు తెలుపగానే వెంటనే స్పందించి మొరం పోయించడం అభినందనీయమని ప్రభుత్వ ఉపాధ్యాయుడు కర్ర వెంకటరాంరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కార్యదర్శి కి కృతజ్ఞతలు తెలిపారు. ఏ గ్రామ పరిధిలోనైనా ఆ గ్రామ కార్యదర్శులు పంచాయతీరాజ్ రోడ్లపై గుంతలు పడ్డ, రోడ్లపై చెట్ల కొమ్మలు పడ్డ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటే ప్రజలు సంతోషపడతారని అన్నారు.



## ప్రభుత్వ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 18( ప్రజాజ్యోతి)

ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

ఈనెల 27 నుండి వచ్చే నెల రెండు వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం అధికారులతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో నిజాయితీ పెంపొందించాలని అన్నారు. ప్రజా సేవలో పారదర్శకత, బాధ్యత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి ఉద్యోగికి పనిలో జవాబుదారీతనం ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14432, లోగో కు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఆర్డీవో మహేశ్వర్, జెడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## రక్తదానం ప్రాణధానంతో సమానం - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

### అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ప్రజా అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి )

అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ గార్డెన్స్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు ఈకార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై,రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేసి, రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.

ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.అమరవీరుల వారోత్సవాల సందర్భంగా స్వచ్ఛందంగా యువత ,ప్రజలు,ఆటో డ్రైవర్లు,పోలీస్ అధికారులు, సిబ్బంది సుమారు 460 మంది రక్తదాన శిబిరంలో పాల్గొనడం అభినందించదగ్గ విషయమని,విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న ఆపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు.మనం చేసే రక్తదానం వలన అత్యవసర సమయంలో,ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి,తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్, నటేష్,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు, డాక్టర్ సంధ్యారాణి,కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గుడ్లరవి,పెంద్యాల కేశవరెడ్డి, బుస్స ఆంజనేయులు ,కరీంనగర్,సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.






## వర్షాల నేపథ్యంలో వరి కోతలు రైతులు తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలి

- సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ముష్టిపల్లిలో మెప్మా కొనుగోలు కేంద్రం తనిఖీ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ – 28 (ప్రజాజ్యోతి)



జిల్లాలోని పంట ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెప్మా ఆధ్వర్యంలో ముష్టిపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్, నీటి, విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ శాతం 17 వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వర్షాల నేపథ్యంలో ఇంకా వరి కోతలు మొదలు పెట్టని రైతులు రెండు రోజుల పాటు వాయిదా వేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో "రైతు నేస్తం"



చొప్పదండి, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):

చొప్పదండి రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు తగిన అవగాహన కల్పించారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తిని సిసిఐలో విక్రయించడానికి పాటించవలసిన నిబంధనల గురించి వివరించారు. యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత తేదీలో వెళ్లి పత్తిని అమ్మి మద్దతు ధర పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏ ఓ వంశీకృష్ణ, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చు

సత్తుపల్లి ఆర్టీసీ డీఎం ఊటుకూరి సునీత

సత్తుపల్లి అక్టోబర్28(ప్రజా జ్యోతి )

అప్రమత్తతతోనే ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీత అన్నారు. అగ్నిప్రమాదాలను అరికట్టేందుకు, నివారణ పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. సత్తుపల్లి



అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్స్ కు అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలననే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక అదనపు అధికారి వై వెంకటేశ్వర రావు సిబ్బంది పలు సూచనలు, అవగాహన కల్పించారు.

గ్యాస్ లీకైన సమయంలో, ప్రమాదాల్లో గాయపడినవారికి ప్రథమ చికిత్స, ముఖ్యంగా ఇళ్లలోని వంట గదిలో గ్యాస్ లీకేజ్ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను అదుపులోకి తీసుకొచ్చే పరికరాలు, ఏ సమయంలో ఎలాంటి పరికరాలు ఉపయోగించాలన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలన్నారు. అప్రమత్తతోనే ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పీ విజయశ్రీ, ఎంఎఫ్ సిలివేరు సాహితీ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి ఎమ్మెల్యే రాగమయి

66 మందికి 66 లక్షల పంపండి

సత్తుపల్లి అక్టోబర్28(ప్రజా జ్యోతి)

ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో 66 మంది ఆడపడుచులకు 66 లక్షల రూపాయల చెక్కులను చేశారు. కళ్యాణ లక్ష్మి 52 మందికి 14 మందికి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని, నిరుపేదలు అయ్యి ఉండి పెళ్లి చేసిన



ప్రతి ఆడపడుచుకు సంక్షేమ పథకం అందిస్తు న్నామని,ప్రతి ఇంటికి సంక్షేమ పథకం చేరే విధంగా పరిపాలన అందిస్తున్నారని తెలియజేశారు. వీటి వలన నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే నిరుపేదల అభివృద్ధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ లైఫ్ సర్టిఫికేట్ స్వీకరణ

- జిఎం పర్సనల్ జి.వి.కిరణ్ కుమార్

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 28 – ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థలో పని చేసి పదవీవిరమణ పొంది సిపిఆర్ఎంఎస్ స్కీమ్ ద్వారా హెల్త్ కార్డ్ పొందిన ఉద్యోగులు 2026 సంవత్సరానికి గాను సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ రెన్యువల్ కోసం ప్రతీ సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ను ఆన్లైన్ లో తమ మొబైల్ ఫోన్ లోని జీవనప్రమాణ్ ఫర్ లైఫ్ సర్టిఫికెట్ లేదా ఆధార్ పేస్ ఆర్డీ ఆండ్రాయిడ్ అప్లికేషన్ల ద్వారా లేదా దగ్గరలోని మీసేవా కేంద్రం వద్దనైనా సమర్పించి నిరాటంకమైన వైద్య సేవలు పొందవలసినదిగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు. దీనికి సంబందించి ఏదైనా తదుపరి వివరాలు/సమాచారం కొరకు లేదా



పాత పద్ధతిలో తమ లైఫ్ సర్టిఫికెట్లను, బ్యాంక్ పాస్ బుక్ కాపీ, ఆధార్ కార్డ్ జతపరిచి తమ దగ్గరలోని పర్సనల్ డిపార్ట్మెంట్ ఏటిబి సెల్ నందు సమర్పించి సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ రెన్యూవల్ చేసుకోగలరని తెలిపారు.

# అగ్ని ప్రమాదం నివారణకు సూచనలు తెలిపిన డి యఫ్ ఓ.

భద్రాచలం టౌన్, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి)

అగ్ని ప్రమాదాలు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో వాటి గురించి రాధా హాస్పిటల్స్ సిబ్బందికి భద్రాచలం డివిజన్ ఫైర్ ఆఫీసర్ డి శ్రీనివాస్ శిక్షణ నిర్ వ్యహించారు. . స్థానిక రాధా హాస్పటల్ నందు మంగళవారం అగ్ని ప్రమాదాలు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో వాటి గురించ ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ సిలిండర్ ని ఎలా వినియోగించాలి తర్వాత పేషెంట్లను బిల్డింగ్ లోపల నుండి బయటికి సురక్షితంగా ఎలా తీసుకురావాలో, అగ్ని ప్రమాదం ఎలా నివారించాలో వివరించి ప్రయోగాత్మకంగా చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో హాస్పటల్ సీఈవో డాక్టర్ కే అలీనా శాంతి, ఎండి ఎస్ రాజేష్ , కే అబ్రహం, డాక్టర్ ఎం సాయి మోహన్ యాదవ్ ఇంకా సిబ్బంది కూడా పాల్గొనారు.




# సింగరేణిలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్

సత్తుపల్లి అక్టోబర్28(ప్రజా జ్యోతి)

స్థానిక సత్తుపల్లి పట్టణంలో సింగరేణి జే.వి.ఆర్ ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , కిష్టారం ఓసి,మైన్ లలో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ,నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తుల అందరితో కలిసి కేక్ కటింగ్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇటీవల జరిగినటువంటి సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం రీజియన్ లో ఇల్లందు , కొత్తగూడెం, మణుగూరు,కార్పొరేట్ ల గెలుపుకు కృషి చేశారని తెలియజేస్తూ వారికి యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజాసేవలో అలుపెరుగని నాయకుడు,పేదల పాలిట పెన్నిధి, జన హృదయ నేత



ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ స్పందించే నాయకుడు ,అన్న అంటే నేనున్నానని భరోసా ఇచ్చే నాయకుడు అని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎవరి కుటుంబంలో శుభకార్యం, ఇతర ముఖ్య కార్యక్రమాలు జరిగిన కుటుంబ పెద్దగా ప్రతీ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులతో మమేకమై ఉంటారని తెలిపారు. అలాగే సింగరేణి కార్మికుల కష్టం గురించి తెలిసినటువంటి నాయకుడు అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు మట్టా రాగమయి దయానంద్ , కోల్ బెల్ట్ ఎం.ఎల్.ఏ లు మరియు ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సాధిస్తామని తెలియజేస్తూ ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి సంస్థ పరిరక్షణ,ఉద్యోగుల సంక్షేమం, సంరక్షణ, ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే దిశగా,నూతన హక్కుల సాధన విషయంలో ఎల్లప్పుడు ఐ.ఎన్.టియు.సి యూనియన్ కార్మికుల పక్షానే ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి వివిధ కమిటీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులు, డి.ఎల్.ఆర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# టీటీడీ కళ్యాణ మండపంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

జన హృదయ నేత పొంగిలేటి శీనన్న జన్మదిన వేడుకలు..

ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.

కల్లూరు అక్టోబర్ 28 ప్రజా జ్యోతి

కల్లూరు పట్టణం టీటీడీ కళ్యాణమండపంలో షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మరియు కల్లూరు మండలం ముద్దుబిడ్డ రాష్ట్ర మంత్రివర్యులు భూ భారతి చట్టాన్ని తెచ్చిన జన హృదయ నేత పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సత్తుపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కల్లూరు ప్రాంత నారాయణపురం ముద్దుబిడ్డ అయినా పొంగులేటి శీనన్న కి పుట్టినరోజున కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు నడుమ సత్తుపల్లి శాసనసభ్యులు ఆడపడుచు ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి ఏఎంసి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి చేతుల మీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రివర్యులు పొంగులేటి శీనన్న సుఖ సంతోషాలతో జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పాటు పడుతుందని మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లు చేయడంలో ప్రభుత్వం షాదీ ముబారక్ కళ్యాణి లక్ష్మి ద్వారా లక్ష రూపాయలు సహాయం చేస్తూ మహిళా అభివృద్ధికి తోడ్పడుతుందని షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో ఆలస్యం లేకుండా చెక్కుల



విడుదలకు సహాయపడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై హరిత, ఆర్ ఐ ఉమా, జి పి ఓ లు కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, జె కృష్ణారెడ్డి, బి మాధవ్, వీరబాబు, బత్తుల రాము, కేసర మోహన్ రెడ్డి, పరిమి భరత్, దామాల రాజు, బైర్ల కాంతారావు, ఉబ్బన రాంబాబు, జంగం నరసింహారావు, బీసీ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు, తురాబ్ ఆలీ, ఉస్మాన్, ఎనుముల రుక్మిణి రాము, మోహన్ నాయక్, శివ నాయక్, మూకర విజయ రావు, దామల సురేష్, ఎన్ కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ పేదలపాటి పెన్నిధి పొంగులేటి శీనన్న కి జన్మదిన శుభాకాంక్షలు

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకురాలు వేమిరెడ్డి త్రివేణి

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ,ఖమ్మం జిల్లా ఆశాజ్యోతి,పేదలపాటి పెన్నిధి, నిరంతరం నమ్ముకున్న ప్రజల కోసం పనిచేసే నాయకుడిగా ప్రజల హృదయాలలో మనసు దోచుకున్న నాయకుడిగా, మాట తప్పని,మడం తిప్పని నాయకుడు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శీనన్న కు ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ మహిళా నాయకురాలు వేమిరెడ్డి త్రివేణి పొంగులేటి శీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా శీనన్న పై కుమ్మరించాలని నా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



# అదృశ్యమైన బాలికను చాకచక్యంగా పట్టుకున్న ముదిగొండ పోలీసులు

ముదిగొండ అక్టోబర్ 28( ప్రజా జ్యోతి )

నేలకొండపల్లి మండలానికి చెందిన ఓ బాలిక ముదిగొండలో తన బంధువుల ఇంట్లో నుంచి వెళ్లిపోయి అదృశ్యమైన బాలికను చాకచక్యంగా పట్టుకున్న ముదిగొండ పోలీసులు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయి అదృశ్యమైన



బాలిక ఆచూకీ కనుక్కునేందుకు రెండు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసిన సీఐ మురళి

ఓ పోలీస్ బృందం చాక చాక్యంగా కోదాడ బస్ స్టాప్ లో ఉన్న బాలికను పట్టుకొని సీఐ మురళి ఆదేశాలతో తల్లిదండ్రులు, బంధువులకు బాలికను పోలీస్ సిబ్బందితో అప్పగించిన ఎస్సై హరిత

తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధవహిస్తూ వారి నడవడికను నిత్యం గమనిస్తూ వుండాలని సూచించిన సిఐ మురళి.

# భద్రాచలంలో సేవా కార్యక్రమాలతో మంత్రి జన్మదినోత్సవం

భద్రాచలం, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి :

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రత్నం రమాకాంత్ ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొని ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు. రక్తదానం చేశారు. ఎండి నవాబ్ మొదటి రక్తదానం చేస్తూ శిబిరానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, అన్నదానం,బైక్ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు . టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎండి జిందా, ఎండి నవాబ్ సమన్వయంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే డా. వెంకట్రావు జెండా ఊపి ర్యాలీకి ప్రారంభించారు. యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

గిరిజన అభ్యుదయ హాల్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, యువత స్వచ్ఛందంగా రోగులు, వారి బంధువులకు ఎమ్మెల్యే స్వయంగా అన్నదానం చేశారు.

ఈ కార్యక్రమాల్లో మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొని మంత్రి జన్మదినోత్సవాన్ని ప్రజాసేవా కార్యక్రమాల ద్వారా ఘనంగా నిర్వహించారు

# పోలీసుల అమరవీరుల వార్షికోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి

ముదిగొండ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)

పోలీసుల అమరవీరుల వార్షికోత్సవంలో భాగంగా ఈ నెల 31 న నేలకొండ పల్లి మండలం మార్కెట్ యార్డులో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి సోమవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరానికి యువతీ, యువకులు, ప్రజాప్రతినిధులు,



మండలంలోని ఆయా గ్రామాలలో అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకోవాలని తెలిపారు. మనం రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితి నుండి, ఒక నిండు ప్రాణాన్ని కాపాడగలమని బాధ్యతగా పెద్ద ఎత్తున పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని అత్యంత విజయంతంగా పూర్తి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముదిగొండ, కూసుమంచి సీఐలు మురళీ, సంజీవ్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల పక్షపాతి పొంగులేటి

-ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

ఇల్లెందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:

అన్ని వర్గాల పక్షపాతి పెన్నిధి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దంపతులు కేక్ కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి పేదవాడికి అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తు న్నాడని తెలిపారు. గతంలో యంపీగా, ఎలాంటి పదవులు లేకుండా ప్రజల పక్షాన ప్రస్తుత మంత్రి పొంగులేటి నిలిచారన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రిగా గతంలో ఎన్నడూ లేనివిధంగా పేదలకు డబుల్ బెడ్



రూమ్ ఇళ్లను, భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనతి కాలంలోని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయిలో అన్ని వర్గాల ప్రజల. కోసం మంత్రిగా పొంగులేటి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదళ్లపల్లి అనసూయ, మాజీ వైస్ చైర్మన్ జానీ, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపికి ప్రజల్లో పెరుగుతున్న బలం

ఇల్లెందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:

రాష్ట్రంలోని ప్రజల నుంచి బిజెపికి బలం పెరుగుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్ లో కామేపల్లి మండలానికి చెందిన ఎన్ఆర్ఐ మోహన్ నాయక్ తో పాటు పలువురు బిజెపి పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజల్లో నమ్మకం కోల్పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు 420 హామీలను విస్మరించిందని తెలిపారు. భవిష్యత్తులో బిజెపి అధికారంలో రానందని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ 10 ఏళ్ళు పాలించి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 80 శాతం యువత బిజెపిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు క్షేత్ర, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని కోరారు. బీజేపీ అధిష్టానం ఎస్టిలను భారత రాష్ట్రపతి, ఇద్దరు ముఖ్యమంత్రులను చేసిన ఘనత ఉందన్నారు. బీజేపీ యువతను ప్రోత్సహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో లో నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ గౌడ్, పట్టణ, మండల అధ్యక్షులు సుచిత్ర పాసి, భట్టు రమేష్, నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు, దోమల మహేష్, శాసనాల రామయ్య, సేనాపతి మురళీకృష్ణ, రేవళ్ల నాగరాజు, రజత్ కోరి, నరసింహారెడ్డి, పవన్, సంతు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 18( ప్రజాజ్యోతి)
ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని జిల్లా






కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 27 నుండి వచ్చే నెల రెండు వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం అధికారులతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో నిజాయితీ పెంపొందించాలని అన్నారు. ప్రజా సేవలో పారదర్శకత, బాధ్యత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి ఉద్యోగికి పనిలో జవాబుదారీతనం ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14432, లోగో కు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఆర్డీవో మహేశ్వర్, జెడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దిల్ కుష్ నగర్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పూర్తి చేయిస్తా

### బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

బాలానగర్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :
కూకట్ పల్లి నియోజకవర్గం, బాలనగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ లో పెండింగ్లో ఉన్న పనులపై స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్



ఆవుల రవీందర్ రెడ్డి ని తన కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులు కలిసి వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిల్కుష్ నగర్ అధ్యక్షుడు ముజీబ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాదర్ హుస్సేన్, సభ్యులు ముక్తార్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ

మొదటిపేజీ తరువాయి..

తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరలు భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ.. ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై పడుతున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఇవాళ సమావేశమైన కేంద్ర కేబినెట్.. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి.. డై అల్యూమినియం ఫాస్ఫేట్ , మోనో అల్యూమినియం ఫాస్ఫేట్ , మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ , ట్రిపుల్ సూపర్ ఫాస్ఫేట్ , 3 గ్రేడ్స్ ఆఫ్ సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ , పొటాష్ డెరైవ్డ్ మొలాసెస్ , అల్యూమినియం సల్ఫేట్ వంటి దాదాపు 28 ఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలకు న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని వివరించారు కిషన్‌రెడ్డి. ఇందుకోసం.. అంతర్జాతీయంగా పెరిగిన ధరలతో ఈ ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై భారం పడకుండా.. రబీ సీజన్ కోసం రూ.37,952 కోట్లు కేటాయిస్తున్నట్లు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. ఇది ఎరువులు ఉత్పత్తి కంపెనీలకు కూడా భారం పడకుండా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు.

## జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

నాంపల్లి, అక్టోబర్,28(ప్రజా జ్యోతి): భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశానికి హాజరై మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం, ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులపై కన్నేసి కాజేయాలని చూస్తుందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్విత, పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ జీవో నెంబర్ 12 ను ఇచ్చి 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. లక్షలాది మంది నిర్మాణ




రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలు అపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సిఐటియు నాంపల్లి మండల కన్వీనర్ ఏదుల సునీత భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య పెయింటింగ్ వర్కర్స్ పిల్లి మోహన్, గొల్లూరి వెంకటేష్, పంగ వెంకటయ్య, వట్టి కోటి వెంకటయ్య, వట్టికోటి కిరణ్,, గడ్డం ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# బడులలోనే బ్రేక్ ఫాస్ట్..

మొదటిపేజీ తరువాయి..

ఖమ్మం జిల్లా మధిర క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో విద్యా రంగంపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలవాలన్న దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు. ఆ దిశగా ఆర్థికశాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. గ్రామీణ యువత పోటీ పరీక్షల కోసం దూరప్రాంతాలకు వెళ్లి ఖర్చులు పెట్టాల్సిన అవసరం లేకుండా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. డిజిటల్ లైబ్రరీ, నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్‌లైన్ కోచింగ్, పోటీ పరీక్షలకు అవసరమైన మొత్తం స్టడీ మెటీరియల్ ఈ సెంటర్లలో అందుబాటు లోకి తీసుకొస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు ప్రదేశాల్లో ఇవి ప్రారంభించేందుకు చర్యలు వేగవంతం చేశామని చెప్పారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ అందించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని భట్టి ప్రకటించారు. మారుతున్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా, పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతులు, బోధనా సౌకర్యాలు పెంచుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి పది గ్రామాలకు ఒక పాఠశాలను గుర్తించి అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్థానిక సీఎస్ఆర్ నిధుల ద్వారా అందించే విధంగా సూచనలు ఇచ్చామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల పైన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి విద్యుత్‌లో స్వయం సమృద్ధిని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

## హరీష్ రావుకు పితృవియోగం

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు. తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని కేసీఆర్ ఓదార్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఆయన పార్థివ దేహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. హరీశ్ రావును ఓదార్చారు. రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. కటుఉంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఎపి మాజీ సిఎం జగన్ తదితరులు కూడా సంతాపం ప్రకటించారు. మాజీ మంత్రి,



సత్యనారాయణ రావు భౌతికకాయానికి నివాళు లర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణెళిశ్ గుప్తా, మెతుకు ఆనంద్, హరీశ్ రావును పరామర్శించారు. సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళు లర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు నివాళి అర్పించారు. అలాగే సిఎం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంతాపం తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా విచారం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు తండ్రి మృతి పట్ల ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిన ప్రార్థించారు. ఈ నేపథ్యంలోనే వైఎస్ జగన్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడి సానుభూతి తెలియజేశారు.

## మావోయిస్టులకు భారీ దెబ్బ

మొదటిపేజీ తరువాయి..

లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్టాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు.

## బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

మొదటిపేజీ తరువాయి..

చేసింది. 'బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర'అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. 'నూతన, అభివృద్ధి చెందిన బిహార్' తమ విజన్ అంటూ ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది. తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్డీయే నేతల ప్రసంగాలు వినే ఉంటారని, ఒక్క నేత కూడా బీహార్‌ను ఎలా ముందుకు తీసుకువెళ్తారో చెప్పడం లేదని అన్నారు. నితీష్‌కుమార్‌ను ఎన్డీయే కీలుబొమ్మగా పేర్కొన్నారు. బిహార్ సీఎం నితీష్‌కుమార్‌ను ఎన్నికల కోసమే బీజేపీ వాడుకుం టోందని, నితీష్ బిహార్ సీఎం కారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరించారని, ఎన్నికల తర్వాత బీజేపీ నితీష్‌ను సీఎం చేసే ప్రసక్తే లేదని అన్నారు. ఇండియా కూటమి తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించిందని, కానీ ఎన్డీయే




ఒక్క మీడియా సమావేశంలో కూడా తమ సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించలేదని అన్నారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాగట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ముందుగా తామే ప్రకటించామని, ఇప్పుడు ఎన్నికల మేనిఫెస్టోను కూడా మొదటగా తాము విడుదల చేశామని చెప్పారు. దీనిని బట్టే బిహార్ విషయంలో తామెంతో కృతనిశ్చయంతో ఉన్నామో అర్థం చేసుకోవచ్చన్నారు. తొలి రోజు నుంచి బిహార్‌కు ఏమి చేయదలచుకున్నామో డిసైడ్ చేసుకున్నామని, బిహార్‌కు తిరిగి పట్టాలపైకి తీసుకువస్తామని చెప్పారు. మహాగట్‌బంధన్ 'ప్రాణ పత్ర' కోసం బిహార్ రాష్ట్రం ఎదురుచూస్తోందని, ఈరోజు తమకు శుభదినమని అన్నారు. మహాగట్‌బంధన్ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ చీఫ్ ముఖష్ సహనీ మాట్లాడుతూ, నవీన బీహార్ కోసం సంకల్ప పత్రాన్ని ఈరోజు విడుదల చేశామని, రాబోయే 30-35 సంవత్సరాల పాటు బిహార్ ప్రజలకు సేవలందిస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను తాము నెరవేరుస్తామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ప్రజలంతా మహాగట్‌బంధన్‌కు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీయేకు ఎలాంటి సంకల్పం లేదని, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని హాగట్‌బంధన్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967